Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ప్రజాభూమి కావలెను ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్ 95021 16677

విజయవాడ Vijayawada

సంపుటి:14 | సంచిక:81 | శనివారం | ఆగష్టు 02, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.14 | Issue No.81 | Saturday | 02 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# ఇది హానీ ట్రాప్ నా...లేక మని ట్రాప్ నా...?



బజారుపాలు చేసారా..
సంఘటన జరిగింది జూన్ 24
వీడియో వైరల్ జులై 31
నాటి వీడియో నిన్నెందుకు
బైటికి వచ్చింది...
తహశీల్దార్ ది ముమ్మాటికీ తప్పే ...
నిజంగా ఇది అతని బలహీనతే...
ఆ బలహీనతే
వారికి
బలమైనదా...
ఆ కోటి
రూపాయల
కోసం ఇన్ని
కక్కుర్తి పనులు
చేసారా..
కోటి
ఇచ్చుకునేంత తహసీల్దార్ తప్పిదం
చేశాడా...
అతడి కామం కోటికి సరిపెట్టిందెవరు...
ఎవరా ఇద్దరు జర్నలిస్టులు..
వీరి వెధవ బ్రతుకుల కోసం వారి
బ్రతుకులు రోడ్డు కీడుస్తున్నారా...

మహిళా విఆర్వో వెనుక ఉన్న
ఆ ఇద్దరు విలేకరులెవరు...
కోటి రూపాయల కోసం విఆర్వో
కొంప మీదికి తెచ్చారా..
మహిళా విఆర్వో ను బలి చేశారా..

ఆడవారి పట్ల ఉన్న గౌరవం ఇదేనా...
ఇలాంటి వారితో సమాజం బాగు
పడుతుందా...
పోలీసులు నిగ్గు తెలుస్తారా..నీళ్ళ పాలు
చేస్తారా...
సర్వం తెలుసుకున్న సర్వోన్నతాధికారి
సరైన చర్యలు తీసుకుంటారా...
ఈ సంఘటన జరిగిందెప్పుడు..
వెలుగులోకి వచ్చిందెప్పుడు..
నిజాలు నిగ్గు తేల్చాలి...నిందితులకు శిక్ష
విధించాల్సిందేగా...
నాయుడుపేట తహశీల్దార్ కథ లో
నిజమెంత...?
రామయ్య... ఓ రామయ్య
ఏమయ్యా ఇది...
నీ ఆనందం నేడు తీరిందా...

(రామమోహన్ రెడ్డి)

మహిళా వీఆర్వో కల్యాణిని తన కామం కోసం వేధించిన నాయుడి పేట తహశీల్దార్ రామయ్య కామ కథ లో విస్తుపోయే నిజాలు బైటికీ వస్తున్నాయి. తహసిల్దార్ రామయ్యను సస్పెండ్ చేసినా ఆ కామ కథ పూర్తిగా బైటికి వస్తేనే కానీ ఇంకోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కొద్దీ మేర కట్టడి చేసే అవకాశం ఉంది.ఇక్కడ ప్రదానంగా తహసీల్దార్ నిర్వహకంలో అతని తప్పు లేక పోలేదు. విఆర్వో ఇంటికి వెళ్లడం అనేది సభ్య సమాజం సిగ్గుతో తల దించు కోవల్సిన పరిస్థితి. ఆయితే అతని బలహీనత ఆ ఇద్దరి జర్నలిస్టుల కు వరం గా మారుతుందని ఆశ పడి బంగపడటం, నిజాలు బైటికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటే పడే శిక్ష కూడా అలాగే ఉంటుంది బహుశా. కేవలము ఆ ఇద్దరి జర్నలిస్టుల కు డబ్బు మీద ఆశ తహసీల్దార్ రామయ్య బలహీనత వెరసి ఒక ఆడకూతురి జీవితం ఇక్కడ అల్లరి పాలు అవ్వడమనేది అత్యంత జూగుస్సాకర విషయం.వినా స్త్రీయ జననం నాస్తి" అనేది స్త్రీలు లేకుండా ఏదీ జరగదని చెప్పే ఒక కొటేషన్. దీని అర్థం: స్త్రీ లేకుండా పుట్టుక లేదు, స్త్రీ లేకుండా ప్రయాణం లేదు, స్త్రీ లేకుండా జీవం లేదు, స్త్రీ లేకుండా సృష్టి లేదు. ఈ కొటేషన్ తరచుగా స్త్రీల ప్రాముఖ్యతను మరియు స్త్రీ శక్తిని తెలియజేయడానికి ఉపయోగిస్తారు. అలాంటి పవిత్రమైన స్త్రీని ఇలా వీధి పాలు చేయడమంటే ఆ సంఘటన కు పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారో అట్లే అర్థమవుతుంది.

ఇక్కడ సమాజం ,సమాజంలో ని మనుష్యులు ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే తహసీల్దార్ రామయ్య తప్పుగా ప్రవర్తన చేశాడని చెబుతున్నది జూన్ 24 వతేదని కొన్ని ప్రముఖ పత్రికలలో బాధిత మహిళ కల్యాణి వివరాలు వెళ్ళడి అవుతున్నాయి.అదే విదంగా తహసీల్దార్ రామయ్య జిల్లా కలెక్టర్,ఎస్పీకి ఇచ్చిన పిర్యాదు లో కూడా సంఘటన జరిగింది గత నెల రోజులు కిందటి మాటగా తెలు స్తోంది. ఇన్ని రోజులు అన్యాయం జరిగిందని తెలిసి బాధిత మహిళ ఉన్నతాధికారులకు కానీ,పోలీసులకు పిర్యాదు చేయలేదని తెలుస్తోంది. ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి ఇలాంటి నీచానికి దిగజారిన తహశీల్దార్ రామయ్య కూడా బైటికి విషయం రానివ్వలేదు.

మిగతా 2లో

## తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు : సిఎం రేవంత్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ” తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నా. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నా. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలి ” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## అన్న విధంగా... అన్నదాత సుఖీభవ



రైతులకు
నిధులిస్తున్నాం...
నీళ్లిస్తున్నాం... యంత్రపరి
కరాలు ఇస్తున్నాం...
పార్టీ మూల సిద్ధాంతంలో
రైతు సంక్షేమం ఉంది...
పార్టీ జెండాలో నాగలి
గుర్తు ఉంది...
కుట్రలు తిప్పికొట్టాలి...
కుతంత్రాలను
ఎండగట్టాలి
కోటి కుటుంబాలను
కలవడమే కాదు... వాళ్ల
హృదయాలనూ గెలవాలి
ప్రభుత్వం చేసే మంచి
పనిని ప్రజల్లోకి
తీసుకెళ్లేది, ఓట్లేయించేది
కార్యకర్తలే
పార్టీ కోసం పని చేసే
వారిని గుర్తిస్తున్నాం...
పదవులు ఇస్తున్నాం
ప్రజాప్రతినిధులు, పార్టీ
నేతలు, కార్యకర్తలతో టెలీ
కాన్ఫరెన్స్‌లో
ముఖ్యమంత్రి
చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ప్రజలకు మంచి చేసేలా పాలన అందించాల్సిన బాధ్యత మాది.. దాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ అధ్యక్షులు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతుసంఘం నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్సులో రేపు ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ పథకంతో పాటు సుపరిపాలనలో తొలిఅడుగు వంటి అంశాలపై పార్టీ యంత్రాంగానికి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. సింగపూర్ పర్యటన విశేషాలను వివరించారు. మిగతా 2లో..



**ఆటోలో చంద్రబాబు:** వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని గూడెం చెరువులో సీఎం చంద్రబాబు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌తో మాట్లాడి అతడి సమస్యలు తెలుసుకున్నారు.

## మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్

కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం...
2029 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తాం
ఘరానా మోసగాడు జగన్
మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు
-జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,జమ్మలమడుగు:- చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు.

మిగతా 2లో..

## కామన్ స్థలాల్లో అక్రమ నిర్మాణం

### శిధిలావస్థలో ఎంఐజి క్వార్టర్స్ కామన్ స్థలాల్లో నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా పెరిగి పోయాయి,ఇందుకు కారణం పశ్చిమ కూటమి కార్యాలయం నుండి అనధికార నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం వల్లనని అందుకనే పశ్చిమ నియోజకవర్గం గట్టు వెనుక ప్రాంతంలో భారీగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని ప్రచారం జరుగుతుంది.ఇందుకు ఉదాహరణగా 43 వ డివిజన్ లో ప్రమాద స్థాయిలో



ఉన్న ఓల్డ్ హెచ్ బి కాలనీ మోహన్ లాల్ చంద్ర బాగ సాబు మెమోరియల్ నగరపాలక

మిగతా 2లో..

## మేం గుర్తించిన అణుబాంబు పేలితే.. ఇసి గల్లంతే:రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : తాము అణుబాంబు వంటి ఆధారాన్ని గుర్తించామని, అది పేలితే భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) కనిపించకుండా పోతుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందనడానికి 100శాతం సాక్ష్యాలు ఉన్నాయని అన్నారు. పార్లమెంట్ ఆవరణలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొదట మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికలపై తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఆ తర్వాత, కాంగ్రెస్ ఒక అడుగు ముందుకు వేసి, మహారాష్ట్రలో ఓట్ల గల్లంతుపై రాష్ట్ర స్థాయిలో దర్యాప్తు చేపట్టిందని అన్నారు. ఇది బహిరంగమైనప్పటికీ.. మూసి వున్న కేసని, బిజెపి కోసం ఎన్నికల కమిషన్ ఓట్లు చోరీ చేసేందుకు యత్నిస్తోందని అన్నారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌పై చర్చ కోరుతూ ఇండియా ఫోరం నేతలు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖను సమర్పించిన రోజునే రాహుల్ గాంధీ ఈ ప్రకటన చేయడం గమనార్హం.

2 శనివారం ఆగష్టు 02 2025

ప్రజాభూమి

## కామన్ స్థలాల్లో అక్రమ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

సంస్థ స్కూల్ ఎదురుగా ఉన్న ఓల్డ్ ఎం ఐ జి డోర్ నెంబర్76-1-184లో ప్రభుత్వం వారు కామన్ గా వదిలిన భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టారు.ఈ అక్రమ నిర్మాణానికి స్థానిక డివిజన్ తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ స్వయంగా పర్యవేక్షించి దగ్గరుండి అక్రమ నిర్మాణాన్ని వేపిస్తున్నట్లు తెలుస్తోంది. బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి కి ముడుపులు అప్పజెప్పి ఈ మాజీ కార్పొరేటర్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ఇద్దరు వాటాలు పంచుకొని, ఈ అక్రమ నిర్మాణానికి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కిందిస్థాయి ప్లానింగ్ సెక్రటరీకి ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కి ఈ అక్రమ నిర్మాణం జోలు వెళ్ళొద్దని, కామన్ స్థలాల్లో వారు కట్టుకుంటున్న మీరు చూసి చూడనట్లు వ్యవహరించాలని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ అన ధి కార ఆదేశాలు జారీ చేసినట్లు గుసగుసలు బలంగా వినపడుతున్నాయి. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే కామన్ స్థలాల్లో అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారు డు విజయవాడ నగర పాలక సంస్థ లో ఓ ఉద్యోగిగా ప్రచారం జరుగుతుంది.విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్పందించి కామన్ స్థలంలో అక్రమ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి పై చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# సంపాదకీయం

## జగన్ ను ‘11’ వెంటాడుతోందా?!




కొన్నిసార్లు అంతే. కొన్ని అంశాలు కాకతాళీయంగా జరిగిపోతుంటాయి. 2024 ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీలోని 175 స్థానాలకు 175 స్థానాలు గెలవటమే టార్గెట్ గా పెట్టుకున్న జగన్ వైనాట్ 175? అంటూ ప్రచారం చేయటం తెలిసిందే. 175 స్థానాల్లో పది శాతమైన 17 స్థానాల్లోనూ గెలవలేక పదకొండు నియోజక వర్గాల్లో మాత్రమే గెలిచి చతికిల పడటం తెలిసిందే. ఇక్కడే మరో ఆసక్తికర కోణాన్ని విశ్లేషకులు తెర మీదకు తీసుకొచ్చారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అప్పట్లో వచ్చిన అసెంబ్లీ సీట్లు 164. దీన్ని 1+6+4=11 అవుతుందన్న సంగతి తెలిసిందే. తాను సాధించిన స్థానాల విడి అంకెల్ని కలిపితే వచ్చే మొత్తానికి సరిపోయే సీట్లను సాధించిన వైనాన్ని చూసి నోళ్లంతా జగన్ తరచూ ప్రస్తావించే దేవుడి స్క్రిప్టు మాటను ఆయన రాజకీయ ప్రత్యర్థులు తెర మీదకు తీసుకు రావటం షురూ చేశారు. నిజానికి 2024లో అసెంబ్లీలో ఎన్నికల్లో కేవలం తన బలం 11 స్థానాలకే పరిమితం అవుతుందని జగన్ మాత్రమే కాదు.. ఆయన అంత దారుణ పరాజయాన్నిచవిచూస్తారన్న విషయాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు కానీ..జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ఊహించి ఉండరనే చెప్పాలి. అలా పదకొండు అంకెతో జగన్ ప్రయాణం మొదలైంది.

ఊహించని దారుణ పరాజయానికి కారణం ఎవరన్న విష యాన్ని పక్కన పెడితే.. జగన్ జీవితంలో 11 అంకె ఈ దారుణ ఓటమితో ఎంట్రీ ఇచ్చింది. రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేయాలంటూ జగన్ ప్రభుత్వంలో అమరావతికి చెందిన వారు పెద్ద ఎత్తున ఉద్యమం చేయటం తెలిసిందే. ఈ ఉద్యమాన్ని వైసీపీ నేతలు ఎంతలా ఎగతాళి చేశారో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇదిలా ఉంటే.. అమరావతి ఉద్యమానికి సంబంధించిన ఒక ఆసక్తికర అంశాన్ని.. దానికి జగన్ ను వెంటాడుతున్న 11 అంకెతో పోలుస్తూ.. ఆ మధ్యన చంద్రబాబు చేసిన వ్యాఖ్య అందరిని కనెక్టు అయ్యేలా చేసింది. కారణంగా అమరావతి రాజధాని కోసం అక్కడి ప్రజలు 1631 రోజులు ఉద్యమం చేశారన్నారు. 1631 (1+6+3+1=11) సంఖ్యను ఒక్కో అంకెను విడివిడిగా కూడితే కూడా జగన్ ను వెంటాడే 11 అంకె వస్తుంది. అలా తరచూ ‘‘11’’ వైసీపీ అధినేతను వెంటాడుతోంది. ఓటాన్ బడ్జెట్ తో బండి లాగుతు న్న కూటమి సర్కారుపై జగన్ చేసిన విమర్శల నేపథ్యంలో.. గత ఏడాది నవంబరు 11న బడ్జెట్ సమావేశాలకు ప్రభు త్వం డేట్ ఫిక్స్ చేయటంతో తెర మీదకు మళ్లీ ‘11’ వచ్చిం ది. కారణం.. క్యాలెండర్ లో నవంబరు 11 నెలలో ఉండ టం.. తేదీ సైతం 11 నాడే బడ్జెట్ సమావేశాల కోసం అసెంబ్లీ షురూ కావటంపై అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది. తాజాగా లిక్కర్ స్కాంకు సంబంధించిన ఉదంతంలోనూ 11 జగన్ ను వదలకపోవటం విశేషం. హైదరాబాద్ లో లిక్కర్ కుంభకోణానికి సంబంధించి దొరికిన డబ్బు రూ.11 కోట్లు కావటం గమనార్హం.

# ఇది హనీ ట్రాప్ నా...లేక మని ట్రాప్ నా...?

మొదటిపేజీ తరువాయి

కేవలము వారి వారి మధ్య వ్యవహారం చెడడం మూలాన ఈ రోజు ఇద్దరి వ్యక్తుల స్వార్థం మరో రెండు కుటుంబాల జీవితాల ను బజారు కీడ్చడం అవుతుందా అంటే తప్పు కాదేమో అన్న భావన వ్యక్తమవుతోంది.ఈ రెండు కుటుంబాల ను బజారు కీడ్చారని బాధిత మహిళ కల్యాణి,బాధితుడు రామయ్య ఆరోపిస్తున్నది సమాజానికి మూల స్తంభమైన నాలుగో స్తంభం లో ఉన్నవారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో మూలమైన నాలుగో స్తంభమైన పత్రికా రంగంలో ఉంటూ ఇలాంటి పనికిమాలిన పనికి నిజంగా వారు ఒడి గట్టినట్లయితే కచ్చితంగాచట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని చెప్పక తప్పడం లేదు.

దీనిని బట్టి చూస్తే ఇది ముమ్మాటికీ హనీ ట్రాప్ అని అనాలా లేక మనీ ట్రాప్ అనాలా అనేది నిజ నిజాలు పూర్తి స్థాయి దర్యాప్తు లో పోలీసులు నిగ్గు తేల్చిన తరువాత చెప్పడంతో పాటు తన స్థాయి మరిచి ఇలాంటి నీచ సంస్కృతి కి పాల్పడ్డ తహశీల్దార్ కు కూడా తన జీవితాంతం గుర్తు ఉండి పోయే సరైనా శిక్ష కూడా వేస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు మేధావి వర్గాలు అంటు న్నాయి.

## మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు మాట్లాడుతూ... ‘‘రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం’ అని సీఎం వివరించారు.

చెడగొట్టడం తేలిక..నిలబెట్టడమే కష్టం ‘దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది’ అని సీఎం వివరించారు. నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు‘రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.’ అని ముఖ్యమంత్రి అన్నారు.

జగన్ ఘరానా మోసగాడు ‘వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సింది పోయి...ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం’ అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్‘పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారుచేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేయగా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తి చేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరువు

# అన్న విధంగా... అన్నదాత సుఖీభవ

మొదటిపేజీ తరువాయి

వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..”చెప్పిన విధంగా హామీలు అమలు చేస్తున్నాం. శనివారం నుంచి అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం అమలు చేస్తున్నాం. ఏడాదికి రూ. 20 వేలు చొప్పున అర్హుడైన ప్రతి రైతుకూ అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించి మొదటి విడతగా రైతులకు రూ.7 వేలు జమచేస్తాం. ఇందులో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు ఉంటుంది. 46,85,838 మంది రైతులకు లబ్ధి కలుగుతుంది. అన్నదాత సుఖీభవ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,342.92 కోట్లు విడుదల చేసింది. కేంద్రం రూ.831.51 ఇస్తోంది. అర్హులైన రైతులందరి పేర్లు లబ్దిదారుల జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే ఎమ్మెల్యేలతో సమీక్షలు చేపడుతున్నాం. అప్పటికీ అర్హుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. రైతుకు మేలు చేకూర్చే అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పార్టీ యంత్రాంగం మొత్తం పాల్గొనాలి. రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను.. లబ్దిని వివరించాలి. రైతులకు టీడీపీ చేసినంత లబ్ది ఇతర పార్టీలేవీ చేయలేదు. రైతు సంక్షేమం కోసం నిధులు ఇస్తున్నాం.. రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందిస్తున్నాం.. వారికి అవసరమైన యంత్ర పరికరాలను అందచేస్తున్నాం.

కానీ గత ప్రభుత్వం అరకొర సంక్షేమం చేసింది.. పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా గుండు సున్నా చుట్టింది. ఈ విషయాన్ని కేంద్రమే స్పష్టంగా తెలియజేసింది. ఇలాంటివి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. ఏ కష్టమొచ్చినా.. మన ప్రభుత్వం ఉందనే భరోసా రైతుల్లో నింపాలి. రైతు సంక్షేమం కోసం పని చేసే పార్టీ టీడీపీ. మన జెండాలోనే నాగలి గుర్తు ఉంది. మన అజెండాలో రైతు సంక్షేమం ఉంది. ఎన్టీఆర్ సీఎం అయ్యాక రూ.50లకే హార్స్ పవర్ విద్యుత్ అందించారు. అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.. ఇది మన పార్టీ సిద్ధాంతం. రాయలసీమలో 90 శాతం ప్రాజెక్టులు టీడీపీ హయాంలో చేపట్టినవే. ప్రాజెక్టులన్నీ నీళ్లతో కళకళలాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు జూలై నెలలోనే 2 సార్లు నిండింది. హంద్రీనీవా ఫేజ్-1లో భాగంగా నీళ్లు విడుదల చేశాం. ఏడాదిలో రూ.3,890 కోట్లు ఖర్చు చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం. ఇవన్నీ రైతులకు మేలు చేకూర్చేవే.” అని చంద్రబాబు చెప్పారు.

సంక్షేమం డబుల్... ఆనందం డబుల్..

“మనం చేపట్టిన ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిలిపివేసింది. రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను నిర్వీర్యం చేసింది. వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కింద ఏడాదికి రూ.12,500 ఇస్తామని రూ.7,500 మాత్రమే ఇచ్చింది. ధాన్యం రైతులకు రూ.1,674 కోట్లు బకాయిలు పెడితే మన ప్రభుత్వం వచ్చాక చెల్లించింది. మనం వచ్చాక మళ్లీ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తున్నాం. అగ్రిటెక్ ద్వారా రైతులకు పరికరాలు అందజేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం సహా.. ఇతర సంక్షేమ పథకాలన్నీ గతానికంటే రెండింతలు అదనంగా అందిస్తున్నాం. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే లబ్దిదారుల సంఖ్య పెరిగింది.. ఆర్థిక చేయూతను పెంచాం. ఈ నెలలోనే సూపర్ సిక్స్ లోని రెండు హామీలు నెరవేరుస్తున్నాం. శనివారం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తున్నాం. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అమలు చేయనున్నాం. పేదల సేవలో భాగంగా నెలకు వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. కొత్తగా స్పౌజ్ పెన్షన్లు 1.09 లక్షల మందికి ఇస్తున్నాం. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నక్యాంటీన్లను పునరుద్ధరించాం. ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది పార్టీ యంత్రాంగమే. ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉండాలి.. ప్రజల కోసం పని చేయాలి. ప్రజలు ఓట్లేస్తేనే మనం అధికారంలో ఉన్నామనే విషయాన్ని ఎప్పటికీ మరువొద్దు. గత ఎన్నికల్లో మనకు ఓటేసిన వారు నిత్యం మనతోనే ఉండాలి.. మరింత మంది మన పాలనను మెచ్చాలి. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిస్తే..ఆనందంలో మనమే గుర్తుకు వస్తాం. మంచి చేసిన వారిని ప్రజలెన్నడూ మరువరు. ప్రజలతో సఖ్యతగా లేకుంటే.. నాకు దగ్గర కాలేరు.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించండి...

“కూటమి ప్రభుత్వం ఇంత సంక్షేమం చేస్తుంటే.. కొందరు ఓర్చులేకపోతున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు ఇంకా కుట్రలు పన్నుతూనే ఉన్నారు.

ఇలాంటి కుట్రల వల్ల రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరుగుతుంది.. దాని వల్ల ప్రజలు, పేదలు ఎలా ఇబ్బందులు పడతారనేది అర్థమయ్యేలా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలదే. కుట్రలు పన్నుతూ.. అడుగడుగునా అడ్డంకులు కల్పించే దుర్మార్గుల నైజాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. గత పాలకులు చెప్పలేనన్ని ఘోరాలు చేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. వ్యవస్థలను గాడిలో పెడుతూ.. సంక్షేమం, అభివృద్ధి సమానంగా నడుపుతూ పాలన చేస్తున్నాం. గతంలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన తప్పులను మళ్లీ మనం చేయకూడదు. చేసిన మంచిని చెప్పుకోవడంలో గతంలో విఫలమయ్యాం. నాడు ప్రతిపక్షాలు చేసిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కొంత అలక్ష్యం ప్రదర్శించాం. ఈసారి అలా జరగకూడదు. మనం అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది. ఇది చరిత్ర చెబుతున్న నిజం. ఇక పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది. ఎవరెవరు ఏం చేస్తున్నారనేది నిరంతరం ట్రాక్ చేస్తూనే ఉన్నాం. పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్నాం. గతంలో ఎన్నడూ లేనంతగా నామినేటెడ్ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టాం. ఇప్పటికే చాలా వరకు భర్తీ చేస్తాం.. మిగిలినవి కూడా చేసేస్తాం. జిల్లా, నియోజకవర్గ నేతలు పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉండేది పార్టీ కార్యకర్తలే. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వారితో ఓట్లు వేయించింది కార్యకర్తలేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను కలిశారు. ఇది మంచి పరిణామం. కోటి కుటుంబాలను కలిసిన మనం... వారి మనస్సులను కూడా గెలుచుకునేలా వ్యవహరించాలి.” అని సీఎం సూచించారు.

మంచిచేస్తే మర్చిపోరు

“మనం చేసిన మంచి ఎక్కడికి పోదని... అది మనతోనే ఉంటుందని సింగపూర్ పర్యటనలో స్పష్టమైంది.

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో లబ్ది పొందిన వాళ్లు.. ఇప్పుడు పెద్ద ఎత్తున సింగపూర్ దేశంలో స్థిరపడ్డారు. సుమారు 40 వేల మంది సింగపూర్ దేశంలో తెలుగు ప్రజలు ఉన్నారు. ఆ దేశ పర్యటనకు వెళ్లినప్పుడు అద్భుతమైన స్వాగతం మన తెలుగు వారి నుంచి లభించింది. ఐదేళ్ల పాటు గత ప్రభుత్వం అన్ని వర్గాలను వేధించింది. పెట్టుబడిదారులను బెదిరించి రాష్ట్ర బ్రాండ్‌ను పూర్తిగా దెబ్బతీశారు. దాన్ని తిరిగి నిర్మించేందుకు శ్రమిస్తున్నాం. పెట్టుబడులు సాధన, రాష్ట్రాభివృద్ధిలో సహకారం కోసం సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో 1996 నుంచి హైదరాబాద్, రాష్ట్రాభివృద్ధికి సింగపూర్ సహకరించింది. గత ప్రభుత్వం వారిని కూడా వేధించింది. దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరిస్తున్నాం.” అని చంద్రబాబు చెప్పారు.

రైతన్న...చంద్రన్న : పల్లా శ్రీనివాసరావు

టెలికాన్ఫరెన్సులో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం సందర్భంగా పార్టీ యంత్రాంగం మొత్తం పాల్గొనేలా తాము సిద్దమవుతున్నామని తెలిపారు. రైతన్నకు అండగా చంద్రన్న అనే విధంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులతో పాటు.. వైసీపీ చేసిన నష్టాన్ని.. ఇప్పటికీ అమలు చేస్తున్న కుట్రలను కూడా ప్రజలకు వివరిస్తామని పల్లా వెల్లడించారు.

ప్రజాభూమి


# స్పౌజ్ పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

## లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ సొమ్మును అందజేసిన ఎమ్మెల్యే

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



41 వ వార్డు పరిధిలో జ్ఞానాపురం ప్రాంతంలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ సొమ్మును అందించారు. అలాగే వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలు క్షేమంగా, సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో స్థానిక జోనల్ కమిషనర్ శ్రీ రాము , జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి , కూటమి పార్టీల అధ్యక్షులు అంథోని శేఖర్ , మధు బాబు , సంజీవరావు తో పాటు కూటమి నేతలు రమణ, సన్నీ, సునీత, రవి, దేవి, ఫ్రాన్సిస్, చిన్ని రెడ్డి, ఏ పి డి పుణ్యవతి , కూటమి పార్టీల వార్డు ఇంచార్జి బానోజీ రావు పాల్గొన్నారు

# ఏడాదిలో 80 శాతం హామీలు నెరవేర్చాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఏడాదిలోనే 80 శాతం హామీలు నెరవేర్చడమనేది ఒక చరిత్రగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారంలో భాగంగా గురువారం భీమిలి మండలం టి. నగరపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుసుకున్నారు. నియోజకవర్గానికి కొత్తగా 768 వితంతువు పెన్షన్లు మంజూరయ్యాయని.. ఇదేవిధంగా అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెప్పారు. 2014-19 లో మంత్రిగా, ఎమ్మెల్యేగా రూ. 4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశానని.. ఈసారి కూడా అందుకు ధీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించేలా అన్ని చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్. రాజు, సరగడ అప్పారావు, తమ్మిన సూరిబాబు, పొట్నూరి రాము, లక్ష్మణ్, గుడ్డాల ఎల్లయ్య, పోతిన సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదు..

## పార్టీ శ్రేయస్సే ప్రథమం పాలకొండ నేతల పనితీరుపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అసంతృప్తి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాలకొండ నియోజకవర్గ నాయకుల నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం విశాఖపట్నం పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన పార్టీనేతల పనితీరుపై సమీక్షా సమావేశంలో, పార్టీ కీలక కార్యక్రమాలపై నేతల ప్రవర్తనను ఆయన తీవ్రంగా విమర్శించారు. టీడీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు "సుపరిపాలన-తొలి అడుగు" వంటి కార్యక్రమాల్లో పాలకొండ నేతల నిర్లక్ష్యం వ్యవహరించారని పల్లా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత స్వార్థం కోసం గ్రూప్ రాజకీయాలు చేస్తే, అధినాయకత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ వ్యక్తిగత స్వార్థాలకు వేదిక కాదు. ఇది కార్యకర్తల పార్టీ.. ప్రతి ఒక్కరు పార్టీ విధానాల్ని గౌరవిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జి పాలకొండ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతాన్నికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి పాతాళ భూదేవి, టీడీపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు చేతులు మీదగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



ఉత్తర నియోజకవర్గంలోని 43వ,45వ వార్డుల పరిధి లోని అక్కయ్యపాలెం, సోనియా గాంధీ నగర్ ప్రాంతాల్లో "ఎన్టీఆర్ భరోసా" సామాజిక భద్రత పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు బీజేపీ ఫ్లోర్ లీడర్, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్లు ప్రజల హక్కుని ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు ఈ మధ్య కాలంలో భర్త చనిపోయిన వితం తువులు వంటి లబ్ధిదారులకు న్యాయమైన గౌరవంతో సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఏపీడీ సత్యవతి,వార్డు కార్పొరేటర్లు హనూక్,ఉషాశ్రీ, మాజీ ఎమ్మెల్సీ రామారావు, ఉషా కిరణ్,ముత్యాల నాయుడు,మోహన్,జగదీష్, నాగరాజు,రఘు,నూకరాజ్, త్రినాథ్,రాజు,శంకర్ రావు, ఆశీర్వాదం సౌజన్య తది తరులు పాల్గొన్నారు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సహ కరించారు

# శ్రీ మాతమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

## ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు వితరణ

ప్రజాభూమి, తిరుపతి రూరల్



తిరుపతి గ్రామీణ మండలంలోని చిగురువాడ పంచాయతీ కొత్తూరు హరిజనవాడ లో వెలసిన శ్రీ మాతమ్మ అమ్మవారి కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తపస్సు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారికి చిగురువాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వార్తాల శివ యాదవ్ కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తమ సొంత నిధులు రూ.50 వేలు రూపాయలు గ్రామ పినపెద్ద వెంకటరామయ్య, పెద్దలు జయరామయ్య లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే అమ్మవారి కొలుపు ఉత్సవాల్లో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులుయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరామయ్య, మల్లీశ్వర్ రెడ్డి, నాగరాజు యాదవ్, మునస్వామి, భాస్కర్ యాదవ్, నరేంద్ర, బాల, రఫీ, రుద్రయ్య, బాబి, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

# ముత్యపు కవచంలో దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత

ప్రజాభూమి, వేంపల్లె



శ్రావణమాసం 2వ శుక్రవారం పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ముత్యపు కవచంలో శ్రీ వాసవి మాత దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తెలిపారు. ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తి అమ్మవారిని ముత్యపు కవచంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించామన్నారు. రాత్రి ఆలయంలో అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించారు. అలాగే మహిళలు కుంకుమ పూజ, వాసవి అష్టోత్తరం, లక్ష్మీ అష్టోత్తరం పఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, అవోపా మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు వడ్లకుంట మృధుల, మురికి హేమలత, మురికి కళావతి, దియ్యల వరలక్ష్మి, మిట్టా కవిత, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ అంటూ ప్రజల్లో ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె పంచాయతీ మార్కాపురం గ్రామంలో మరియు కొత్రపాటపల్లి పంచాయతీ కాల్వకట్ట ఇందిరానగర్ లో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ. నారా చంద్రబాబు ఎలక్షన్లకు ముందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే స్లోగన్స్ తో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి ఎలక్షన్ తర్వాత బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అని అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలకు మోసం చేయడం జరిగిందని ఇప్పుడు ప్రజలందరూ బాధపడుతున్నారని .గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి 36 80 కిలోమీటర్లు పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని నవరత్నాల కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాట ప్రకారం ఎలక్షన్లకు ముందు ఇచ్చిన ప్రతి హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని .ఇప్పుడు తెలుగుదేశం నాయకులు అభివృద్ధికి తొలి అడుగని మళ్లీ ప్రజలను మోసం చేసే దానికి కరపత్రాలు పట్టుకొని ఇంటింటికి తిరుగుతున్నారని. ఇప్పుడు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. ముని రెడ్డి. కృష్ణారెడ్డి. సీతారాం రెడ్డి లక్కినేని ఓబయ్య మాజీ సర్పంచ్. డాక్టర్ మాబు మాజీ సర్పంచ్. బత్తల గురుస్వామి. పిరయ్య. శీను ఆంథోనీ. ప్రసాద్. మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సాహిత్య సేవలో జర్నలిస్టుల పాత్ర అమోఘం

- తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ 5వ వార్షికోత్సవ సభలో పలువురు జర్నలిస్టులకు ఆత్మీయ సత్కారం..
- ప్రజాభూమి ఎడిటర్ కే.పీ. కుమార్ కు సన్మానం

ప్రజాభూమి, అనంతపురము



కవులు, రచయితలు సామాజిక దృష్టితో చేసే అనేక రచనలకు జర్నలిస్టులు తమ సహాయ సహకారాలు అందించి సాహిత్య సేవలో పోషిస్తున్న పాత్ర అమోఘమని పలువురు వక్తలు ప్రశంసించారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం సమావేశ మందిరంనందు శుక్రవారం నిర్వహించిన తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ 5వ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు టీవీ రెడ్డి రచించిన "అమరమ్" కవితా సంపుటి పుస్తకాన్ని, కొందరు రచయితల పుస్తకాలను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిజంలో సాహిత్య సేవకు తోడ్పాటునందిస్తున్న పలువురు జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి దినపత్రిక అనంతపురం ఎడిషన్ ఎడిటర్ కే. పురుషోత్తం కుమార్ (కే.పీ. కుమార్)ను ముఖ్య అతిథులు కిరీటం అలంకరించి, శాలువా కప్పి, మొమెంటో అందజేసి ఘనంగా ఆత్మీయ సత్కారం గావించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు అధ్యక్షులుటీవీ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల అందిస్తున్న సాహిత్య ప్రచార సహకారానికి ధన్యవాదములు తెలిపారు. ఈ సత్కార కార్యక్రమంలో ఆత్మీయులు, నాటక రంగ ముఖ్య కళాకారులు గాజుల వెంకటసుబ్బయ్య (మాజీ అధ్యక్షులు, లలిత కళా పరిషత్, అనంతపురం), వాల్మీకి కుల్లాయప్ప, సహచర మిత్రులు తోట నాగరాజు, శేషాద్రి శేఖర్, ఇతర సాహితీ మిత్రులు నిర్వాహకులతో పాటు ముఖ్య అతిథులతో కలిసి కేపీ కుమార్ ను సత్కరించారు.

# సిపిఐ పార్టీ పేద ప్రజల పార్టీ

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య,జగదీష్,జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



సిపిఐ పార్టీ పేద ప్రజల పార్టీ అని, పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో గత నూరు సంవత్సరాలుగా ఎన్నో విజయాలను సాధించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, జగదీష్,జాన్సన్ బాబు జిల్లా కార్యదర్శి వేమయాదవ్, మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా రెండవ మహాసభ లు రెండవ రోజు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం సీనియర్ నాయకులు చేనంపల్లి భుజంగం సిపిఐ జెండా పార్టీని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కీర్తిశేషులు తీరంపురం నారాయణ సభ వేదికలో ప్రతినిధుల సభ నిర్వహించారు. సభా అధ్యక్షులుగా వెంకట నారాయణ, సురేంద్ర నాయుడు, వినోద్ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ, సిపిఐ పార్టీ దేశవ్యాప్తంగా ఎన్నో ప్రజా సమస్యలను పరిష్కరించిన ఘనత పార్టీకి దక్కిందన్నారు. అధికారం లేకపోయినా పేద ప్రజల కొరకు ఎన్నో విజయాలను సాధించడం గొప్ప కార్యమని తెలిపారు. భవిష్యత్ తరాల్లో కూడా సిపిఐ పార్టీ పేద ప్రజలకు మరిన్ని సమస్యలపై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మధుతో పాటు జింక చలపతి, కాటమయ్య, దాదా పీర్,మహదేవ్, కదిరప్ప, శ్రీనివాసులు, వినోద్, బాలస్వామి, శ్రీరాములు, విజయలక్ష్మి, రవి, వెంకట్ నారాయణ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అత్యవసరం-ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణాన్ని పచ్చదనంతో నింపుతూ, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలనే దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గాంధీనగర్,కాలేజ్ సర్కిల్ ప్రాంతాల్లో పర్యావరణ అనురక్త కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ,పట్టణ సౌందర్యం, మరియు ప్రజా ఆరోగ్య సాధనకు శ్రీకారం చుట్టేలా ఈ కార్యక్రమాలు జరిగాయి. మొదట నూతనంగా గాంధీనగర్ లో ఏర్పాటు చేసిన పార్కులో మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, నేటి చెట్టు రేపటి శ్వాస అన్న నినాదంతో ప్రజలను మొక్కల పెంపకంలో చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం,గాలి నాణ్యతను మెరుగుపరచడం, పట్టణ సౌందర్యాన్ని పెంపొందించడం ద్వారా ధర్మవరం ప్రజలకు ఆరోగ్యంగా జీవించే వాతావరణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అలాగే విశ్రాంతి, ఆరోగ్య పరిరక్షణ మరియు సామాజిక కలయికకు అనువుగా రూపొందించిన ఈ హరిత ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌లు, మొక్కల పెంపకానికి ప్రత్యేక జోన్లు,నీడతో కూడిన సీటింగ్ ఏర్పాట్లు,అన్ని వయసులవారికి అనువైన పౌర సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి అని తెలిపారు. మొక్కలు నాటడం అనేది కేవలం కార్యక్రమం కాదు అది భవిష్యత్ తరాల కోసం మన బాధ్యత అని మంత్రి తన సందేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర,రూరల్ అధ్యక్షులు చంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసె సుధాకర్,మహేష్ చౌదరి,ఫణి కుమార్,జనసేన నాయకులు రాజారెడ్డి,బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంఖంపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం, శంఖంపల్లి పంచాయతీలో, ఆగస్టు 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లిఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదిన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. దానిలో భాగంగా శుక్రవారం శంఖంపల్లి పంచాయతీలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు. పాకాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛను 100% పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలియజేశారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు వెళ్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని తెలిపిన ఆయన ప్రజా సమస్యలు ఉంటే స్థానిక నాయకుల ద్వారా కానీ, మండల నాయకుల ద్వారా కానీ, త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన మల్లేపల్లి విద్యార్థులు.

ప్రజాభూమి గండేపల్లి.





గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులకు ఏపీ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో చింతపల్లి సాయి, చింతపల్లి వెంకట, చింతపల్లి గిరి సాయి నిరంజన్, దార్లంక మణికంఠ, తెలగ రెడ్డి సురేష్ ఈ ఐదుగురు విద్యార్థులు ఎంపిక పట్ల గ్రామంలో ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు గ్రామంలోని నాయకులు ప్రజలంతా అభినందనలు వ్యక్తం చేశారు. అయితే ఒకే ఇంటి పేరు అయినా చింతపల్లి వారిని గ్రామస్తులు అభినందించారు. అయితే ఈ మల్లేపల్లి గ్రామంలో సుమారు పోలీస్ ఉద్యోగంలో సుమారు 60 మంది వరకు గ్రామంలో పోలీస్







## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



బర్రింకలపాడు గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తూ పోలవరం శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ఒకేసారి పెన్షన్ మొత్తాన్ని పెంచి పంపిణీ చేస్తూ సామాజిక న్యాయం సాధించడంలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. జీలుగుమిల్లి మండలంలో నూతనంగా అర్హత పొందిన 54 స్పౌస్ పెన్షన్లను ప్రకటించామని, బర్రింకలపాడు గ్రామంలో వాటిని లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు.ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారుజామునే ఇంటి ముంగిటకు పెన్షన్ అందేలా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.లబ్ధిదారుల ముఖాల్లో తృప్తి చిరునవ్వు చూడడం తమ పాలక బృందానికి గర్వకారణమని అన్నారు. గ్రామస్తులు తమకు ఇచ్చిన సహకారం, ఆదరణకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం



మండలంలోని దొర మామిడి సెక్టార్ -1 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బుట్టాయగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ యు వి ఎన్ పద్మావతి, సూపర్వైజర్ వై.వెంకటలక్ష్మి మాట్లాడుతూ నవజాత శిశువుకు పుట్టిన మొదటి గంటలో తల్లి ముర్రిపాలు అందించడం, బిడ్డకు మొదటి టీకా ఇవ్వడం చాలా ముఖ్యం అని అన్నారు. తల్లిపాల వల్ల, బిడ్డకు సరైన పోషణ అందుతుందని,రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లి, బిడ్డకు మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయని అన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లులలో రొమ్ము క్యాన్సర్ రాదని,కాన్పుకి కాన్పుకి మధ్య వ్యవధి వస్తుందని వివరించారు. ఈ వారోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడాన్ని వెరీ గుడ్ ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఆగష్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్,పిల్లల తల్లులు హాజరయ్యారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ పోస్టర్ విడుదల చేసిన విజయరాజు

ప్రజా భూమి, కామవరపుకోట



రాష్ట్ర ప్రభుత్వం రోజురోజుకీ దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజలనుమోసం చేస్తున్నారంటూ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ బాబు షూరిటీ మోసం గ్యారంటీ పోస్టర్ను విడుదల చేశారు.కంభం విజయరాజు మాట్లాడుతూ అబద్ద హామీలతో కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా నట్టేట ముంచిందో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమములో కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్య నారాయణ , వైస్ ఎంపీపీ తమిశెట్టి గిరిజ సుబ్రహ్మణ్యం , డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అవదాని రామకృష్ణ , మాజీ సొసైటీ అధ్యక్షులు సాయిన కనకరాజు , టౌన్ ప్రెసిడెంట్ నానది సాగర్ , వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు , సీనియర్ నాయకులు తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం , వార్డ్ మెంబెర్ ఘంటా భాస్కరరావు , ప్రచార కమిటీ అధ్యక్షులు మేరుగు బాబురావు , మేడంకి చిన్న , కేసరి రఘుపతి రెడ్డి , ఎంపీటీసీలు బొల్లు సత్య నారాయణ , ఉప్పలపాటి మోహన్ రావు , వాసే ఆనంద్ , బొల్లుబోయిన పుష్ప , గుంటుపల్లి సూర్య ప్రకాష్ , కొమ్మిన నరేష్ , మంకినపల్లి చిన్న , మద్ది రామయ్య , మేడంకి రమేష్ , దుర్గారావు, సుబ్రహ్మణ్యం, మోహన్ , మరియు పలువురు నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు.

## నిరాహార దీక్షను విరమించిన గిరిజనులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఎల్ టి ఆర్ వివాదాలు జరుగుతున్న భూములను ఆర్ అండ్ ఆర్ కొనుగోలు చేయటం ఆపాలని కోరుతూ గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను విరమించారు. సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జగ్గిశెట్టిగూడెం గ్రామస్తులకు నిమ్మరసం ఇచ్చి,దీక్షలు విరమింప చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రెడ్డి గణపవరం పంచాయతీలో పరిధిలో జగ్గిశెట్టిగూడెం, రెడ్డి గణపవరం, పాలకుంట గ్రామాల్లో 30 ఏళ్ల నుండి సాగు చేస్తున్న ఎల్ టి ఆర్. 1/70 చట్టం మరియు జిరాయితి భూములను ఆర్ అండ్ ఆర్ లో అమ్మకాలు చేయాలని గిరిజనేతరులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దీనికి బుట్టాయగూడెం రెవిన్యూ అధికారులు పెద్ద ఎత్తున కమిషన్ల కోసం వివాద భూములను ఆర్ అండ్ ఆర్ పెట్టాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కొనుగోళ్లు ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడంతో డిటి రమేష్ కు వినతి పత్రం అందజేసి, సమస్యలను సత్వరం పరిష్కరించేటట్టు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గిశెట్టి గూడెం గ్రామస్తులు ఉరుముల సూర్యచంద్రం. ఉనుముల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగ అరెస్ట్

### -75 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రైళ్లలో ప్రయాణిస్తున్న మహిళల మెడ నుండి బంగారు గొలుసులను లాకెళ్లే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దొంగను రైల్వే పోలీసులు అరెస్టు చేసి అతని నుండి 75 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి రైల్వే పోలీస్ అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రం కందమల్ జిల్లా కు చెందిన బినోత్ నాయక్ రైళ్లలో ప్రయాణించే మహిళల మెడలో నుండి బంగారు గొలుసులను లాకెళ్లేవాడు. దీనిపై రైల్వే పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు దర్యాప్తు సాగించి శుక్రవారం హిందూపురం రైల్వే స్టేషన్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న బినోత్ నాయక్ అదుపులోకి తీసుకొని విచారించగా నేరాలు అంగీకరించినట్లు తెలిపారు. గుంతకల్లు రైల్వే ఎస్పి రాహుల్ మీనా నేతృత్వంలో రైల్వే డిఎస్పీ హర్షిత పర్యవేక్షణలో ధర్మవరం జిఆర్పిఎఫ్ సిఐ అశోక్ కుమార్, ధర్మవరం, హిందూపురం జి ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ లు రోహిత్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, రైల్వే ఎస్సై సజ్జప్పల ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్లు లో రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు రమేష్, జగదీష్ చైన్ స్నాచింగ్ దొంగను పట్టుకోవడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు. స్వాధీనం చేసుకున్న ఆభరణాలకు సంబంధించి హిందూపురంలో మూడు, ధర్మవరంలో రెండు, కదిరి రైల్వే స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదైనట్లు వివరించారు. అంతరాష్ట్ర దొంగను పట్టుకోవడంలో విశేష కృషి చేసిన పోలీసు బృందాన్ని గుంతకల్లు ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లాకు కొత్తగా 3988 పింఛన్లు మంజూరు
- ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం ప్రజా భూమి



శుక్రవారం పాలకోడేరు మండలం గోరగనమూడి గ్రామంలో వృద్ధాప్య, దివ్యాంగ పింఛన్లు స్థానిక జ్ఞానానంద సీనియర్ సిటిజన్స్ ఆశ్రమంలో 15 మందికి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి, పిల్లల చదువులు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లబ్ధిదారుల ఇంటిలో మంచినీటి కుళాయి, కరెంటు సౌకర్యం, డ్రైనేజీ సదుపాయం ఉన్నది లేనిది పరిశీలించి ప్రభుత్వం తరఫున వారి కోరుకునే అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిందేలా వీరాస్వామి అనే యువకునకు ఐటిఐ మెకానికల్ విభాగంలో శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించాలని, గండికోట దుర్గ అనే యువతకి కుట్టు మిషన్ ఇప్పించాలని డి ఆర్ డి ఏ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పథకం కింద జిల్లాలో ఈరోజు 2,26,995 మందికి పెన్షన్ల ఉదయం 6.00 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ ప్రారంభించడం జరిగిందని, ఈ పింఛన్ల కింద జిల్లాకు 97.14 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు . ముఖ్యంగా ఆగస్టు నెల నుండి ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ల కింద జిల్లాలో 3988 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం భాగస్వామి పెన్షన్లు మంజూరు పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు అన్నారు. ఒక్క గోరగనమూడి గ్రామంలో 290 మంది వివిధ పెన్షన్ దారులకు రూ.12.13 లక్షలు అందజేస్తున్నమన్నారు. ఈసారి పెన్షన్ల పంపిణీతో పాటు సచివాలయ సిబ్బంది పి4ఫోర్ లో భాగంగా బంగారు కుటుంబాల అవసరాల గురించి కూడా సర్వే చేయడం జరుగుతోందన్నారు. పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ఆశయ సాధనకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఎం మురళీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఎన్.వి.ఎస్ రాంప్రసాద్, వీఆర్వో కే.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పి.సరళ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి: ఎస్సై దుర్గా మహేశ్వరరావు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



తమ భద్రత రక్షణకై ఉన్న చట్టాలపై బాలికలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని బుట్టాయిగూడెం ఎస్సై దుర్గా మహేశ్వరరావు అన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు జీలుగుమిల్లి సిఐ బి.వెంకటేశ్వరరావు, బుట్టాయిగూడెం ఎస్ఐ కె. దుర్గా మహేశ్వరరావు, సిబ్బంది ఆధ్వర్యంలో మండలం లోని రాజానగరం గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో శుక్రవారం విద్యార్థినులకు భద్రత రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై దుర్గా మహేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులకు శక్తి యాప్, ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్, స్త్రీలు, పిల్లలపై జరిగే నేరాలకు చట్టపరమైన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. మహిళలు పిల్లలపై జరిగే అనేక నేరాల గురించి, వాటిని ఎదుర్కొనే విధానాలను వివరించారు. బాలికలు అనుకోని భద్రత, రక్షణ సమస్యలు ఏర్పడినప్పుడు తమను తాము రక్షించుకునే స్వీయ రక్షణ అంశాలను తెలిపారు. అత్యవసర సమయాల్లో పోలీసులను ఎలా సంప్రదించాలో కూడా వివరించారు. బాలికల భద్రతకు, రక్షణకు సంబంధించిన వివిధ చట్టాలను క్షుణ్ణంగా పరిచయం చేశారు. అనుకోని సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే 112 డయల్ చేయాలని తెలిపారు. ఆధునిక సాంకేతికత వాడకంలో విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సోషల్ మీడియాలో పరిచయమయ్య వ్యక్తులతో వ్యక్తిగత వివరాలను, సమాచారాన్ని పంచుకోకూడదని హితవు పలికారు. మొబైల్ ఫోన్ ద్వారా బాలికలకు జరుగుతున్న మోసాలు, ఇతర వేధింపులపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికలు అనుక్షణం ఆత్మవిశ్వాసంతో మెలగాలని, సమస్యలు ఎదురైనప్పుడు ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల, పోలీసుల సహాయం తీసుకొని పరిష్కరించుకోవాలన్నారు. స్త్రీల విద్యార్థునుల, పిల్లల భద్రత,రక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఆపద సమయంలో సహాయం పొందేందుకు అవసరమైన వివిధ ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతిగృహం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనతో మంత్రి అనితకు మతి భ్రమించింది-జనం వచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తారా...

### -వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన నెల్లూరు పర్యటన విజయవంతం కావడంతో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి విమర్శించారు. గురువారం జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన విజయవంతం కావడంపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆమె చేసిన వ్యాఖ్యలు నిరూపించాలని దీపిక అన్నారు. శుక్రవారం వైసీపీ కార్యాలయంలో ఆమె ఈ విషయంపై విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనకు వస్తున్నారని తెలిసి, కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి జగన్ పర్యటనకు జనాలు రాకుండా మూడు వేల మంది పోలీసులను పెట్టారన్నారని, ఇది చాలా దన్నట్లు రోడ్లమీద గుంతలు తవ్వి, ఇనుప కంచెలు పెట్టారని అయినా జననేత వస్తున్నాడని తెలిసి సునామీల జనాలు వచ్చారని పేర్కొన్నారు. వచ్చే జనాలను ఎవరూ సైతం రాకుండా అడ్డుకోలేకపోయారని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున జనాలు రావడంతో మంత్రి అనితకుమతి భ్రమించిపోయిందన్నారు. జనం వచ్చినట్లు నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తారా అని దీపికా వేణు రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయలేని అసమర్థ హోంమంత్రి అని విమర్శించారు. నిత్యం మాజీ సీఎం వైఎస్ జగన్ను దూషించడానికి ఆమె పరిమితమయ్యారని, ప్రతిచోటా పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకొని రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలన్నారు.

## డిజైనర్ నాగరాజుకు కూటమి నేతల సన్మానం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం మాజీ శాసనసభ్యులు సభ్యులు వరదాపురం సూర్యనారాయణ సూచన మేరకు కూటమి నేతలు చేనేత డిజైన్ డవలెప్మెంట్ జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ డిజైనర్ జుజూరు నాగరాజును వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చరవాణి (ఫోన్) ద్వారా వరదాపురం సూర్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. తోరలోనే ధర్మవరం వచ్చి వ్యక్తిగతంగా సన్మానం చేస్తాను అని,మీలాంటి వారు ధర్మవరానికే కాదు దేశానికి గర్వకారణం అని వరదాపురం సూరి పేర్కొన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం లేపాక్షి లత మండపం నుండి ప్రారంభమైన ధర్మవరం చేనేత పట్టు చీరలు డిజైన్ ను నూతన వరవడిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకోని రావడానికి నాగరాజు కృషిచేయడం అభినందనీయం అని,భవిష్యత్ లో మహిళల అభిరుచి అనుగుణంగా మరిన్ని నూతన డిజైన్లు రూపొందించి అంతర్జాతీయ స్థాయిలో ధర్మవరం చేనేత పట్టు చీరలకు గుర్తింపు తీసుకుని రావాలని వారు నాగరాజును కోరారు.అందుకు అవసరం అయినా సహాయ సహకారాలు అందిస్తాను అని సూరి హామీ ఇచ్చారు. [illegible] అభినందించిన వారిలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కోశాధికారి అంజన రెడ్డి,తెలుగు మహిళ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాహెబి,టీడీపీ 2 వార్డు మాజీ ఇంచార్జ్ బోడిగల గిరిధర్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి,నారాయణ స్వామి యాదవ్, బీజేపీ మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాప్తటి రాము, బీజేపీ 6 వార్డు మాజీ ఇంచార్జి చింత జగదీష్, గందమనేని నారాయణ స్వామి, భారతీయ జనత పార్టీ,తెలుగుదేశం సీనియర్ నాయకులు గోపాల కృష్ణ, రంగనాయకులు, శీన,మాబు, పోతుకుంట మధు, పోతలయ్య, దర్శినమల నాగరాజు, గొడ్డుమర్రి కిష్టా, నారాయణ, గొట్లూరు వీరానారప్ప, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి





క్యాన్సర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సును పట్టణంలోని రుషి విద్యాలయాలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ధూమపానం ప్రమాదకరమని, వాహనాల నుండి వెలువడే విషపూరిత రసాయన పొగలు పీల్చడం వలన శ్వాస సమస్యలు వస్తాయని తెలిపారు. బయటికి వెళ్లినప్పుడు తప్పనిసరిగా మాస్క్ గాని చేత గుడ్డ గాని ధరించాలని తెలిపారు. అ దే వి ధ ం గా ని గ రె ట్ల , బీ డీ లు తాగేవారికి దూరంగా ఉండాలని తెలిపారు. స్వచ్ఛమైన ప్రాణ వాయువు కోసం ఇంటి ముందర మిద్దెల మీద చెట్లు, మొక్కలు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి, సీఈవో రవీంద్ర, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లాలో సారథ్యం పర్యటనను విజయవంతం చేయండి:

### రాష్ట్ర బిజెపి నాయకులు.డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపు

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం తెలుగువారి గుండెల్లో కాషాయ జెండా జేజేలు మోగించేందుకు బీజేపీ చేపట్టిన మహాయాత్ర సారథ్యం రెండో విడత రాష్ట్ర పర్యటన ఈ నెల 7న ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ సందర్భంగా.సారథ్యంకార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ కార్యకర్తలను కోరారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ.బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్. మాధవ్ నాయకత్వంలో ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని ఈ నెల 7 న జిల్లాలోకి ప్రవేశిస్తుందని చెప్పారు.. సారథ్యం యాత్ర ముఖ్య ఉద్దేశం కార్యకర్తల్లో జాతీయవాద భావాలను బలపరిచే విధంగా, వారికి వికసిత భారత దిశగా స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడమే,అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈ యాత్ర ద్వారా కార్యకర్తలకు అవగాహన కల్పించబడుతుంది. ఇదే సమయంలో ప్రజల్లో కూడా మోదీ గదృఢ సంకల్పం, దేశ అభివృద్ధికి బీజేపీ వహిస్తున్న పాత్రను విస్తృతంగా పరిచయం చేయనుందని అన్నారు. జిల్లాలో జరిగే సారథ్యం శోభాయాత్రలో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, హిందూ బంధువులు కూడా సమూహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ యాత్రను విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు

# కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ కై 11 న ఇంటర్ కమీషనరేట్ వద్ద మహాధర్నా.

## జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఆగష్టు 11న ఇంటర్మీడియట్ బోర్డు కమీషనరేట్ వద్ద కాంట్రాక్టు లెక్చరర్స్ నిర్వహించిన మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఎలక్షన్ కోడ్ కారణంగా చిట్ట చివరి దశలో ఉన్న కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ తక్షణమే పూర్తి చేసి ఉత్తర్వులు అందజేయాలని,రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్టు లెక్చరర్ పదవీవిరమణ వయసు 62 కి పెంచాలని,2024 సంవత్సరానికి సంబంధించిన మే నెల వేతనం వెంటనే విడుదల చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నెల 11 ఇంటర్మీడియట్ బోర్డు దగ్గర మహాధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్ట మొదటిగా సంతోషం వ్యక్తం చేసింది కాంట్రాక్టు లెక్చరర్స్ మాత్రమేనని గుర్తు చేశారు.గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి నమ్మించి ఎలక్షన్ కోడ్ వచ్చే వరకు తాత్సారం చేసి కాంట్రాక్టు లెక్చరర్స్ గొంతు కోసిందని వాపోయారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునః ప్రారంభిస్తారని ఎంతో ఆశించామని కానీ సంవత్సరకాలం మంత్రులు చుట్టూ,అధికారులు చుట్టూ,తిరుగుతూనే ఉన్నామని అయినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో మరో గత్యంతరం లేక ప్రభుత్వం దృష్టికి మా సమస్యల్ని తీసుకెళ్లడం కోసం ఒక్కరోజు మహాధర్నా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బీ జె గాంధీ,రాష్ట్ర ట్రెజరర్ కే.రత్నకుమారి,ఎన్.సాం కిరణ్,శేషగిరి,జాన్,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు

ప్రజా భూమి కిర్లంపూడి



మాజీ మంత్రి,రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని మండల కేంద్రమైన కిర్లంపూడి ఏనుగు వీధి రామాలయంలో ఉన్న శ్రీ దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో రామాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు పొన్నా సుబ్రహ్మణ్య శర్మ మహిళలతో సహస్ర కుంకుమార్చన,లలిత పారాయణం,లక్ష్మి అష్టోత్తరం మొదలగు పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా రామాలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం క్షీణించడం మమ్మల్ని ఎంతగానో ఆందోళనకు గురి చేసిందని,అనారోగ్యం నుండి కోలుకొన్న ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఏనుగు వీధి పెద్దలు, మహిళలు రామాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేసి,ప్రతి ఒక్కరూ కొబ్బరికాయ కొట్టి ముద్రగడ 100 ఏళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మొక్కుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.సాయంత్రం భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు రామాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నూతన పెన్షన్లను పంపిణీ చేసిన కూటమి శ్రేణులు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభా రాజా ఆదేశాలు మేరకు ఏలేశ్వరం మండలానికి మంజూరయిన 115 వితంతు పెన్షన్స్ పెద్దనాపల్లి,లింగంపర్తి,భద్రవరం,పేరవరం,సిరిపురం ఎర్రవరం ,తిరుమాలి గ్రామాల్లో ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మరియు కాకినాడ జిల్లా ఎంపీపీ ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి )పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏలేరు డీసీ సభ్యులు ఎస్వీజీ రాజు లింగంపర్తి పీఏసీఎస్ అధ్యక్షులు పెంటకోట మోహన్ ఎంపీటీసీ సభ్యులు కొప్పుల బాబ్జి పసల సూర్యనారాయణ వరుపుల దుర్గావేణి ఎక్స్ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు ఎన్డీఏ నాయకులు ధనేకుల భద్రరావు పెంటకోట శ్రీధర్ బస్వా ప్రసాద్ మైరాల కనకరావు సూటి ప్రభాకర్ కోరుకొండ నూకరాజు జిగటపు సూరిబాబు నూకటటి ఈశ్వరుడు సర్పంచ్ లు ఎంపీడీఓ గార్లు పాల్గొన్నారు

# లింగంపర్తిలో భవన నిర్మాణ కార్మికుడు కొండబాబుకు చిరు సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుడు పెమ్మాడ కొండబాబును శుక్రవారం ఘనంగా శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుడు పెమ్మాడ కొండబాబు మాట్లాడుతూ భవన కార్మికుడిని ఘనంగా సత్కరించడం ఇదే మొదటిసారి అని తనకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.భవన నిర్మాణం అయిపోయిన వెంటనే సంబంధం లేనటువంటి ఈ రోజుల్లో మమ్మల్ని గుర్తించి సన్మానించిన పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలియ జేశారు.ఇలాగే ప్రతి ఒక్క భవన కార్మికున్ని కష్టాన్ని గుర్తించాలని కొండబాబు కోరారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘ ప్రతినిధులు లింగంపల్లి నాగేశ్వరరావు, గుండుబిల్లి చక్రం,వమ్మి సతీష్,అడపా శివప్రసాద్,కరేడ్ల కాశీ విశ్వనాథం, రెడ్డి శ్రీనివాస్, కంద శ్రీనివాస్, గవరసాని సత్తిబాబు,దేగల త్రిమూర్తులు,తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు సీఐ నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎఫ్ జె సి సి చర్చి ఫాస్టర్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.







మండల కేంద్రం విఆర్ పురం బీసీ కాలనీ కి చెందిన ఎఫ్ జె సి సి చర్చి ఫాస్టర్ ఉంగుటూరీ ఏసురత్నం, ఆయన తల్లి అలివేలు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్ గోపాల కృష్ణ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శాలువకప్పి, పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రతీ అణువు తెలిసిన అధికారిగా మీరు మీవృత్తిలో అద్భుతమైన సేవలు అందించాలని, మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని కోరారు. నిజాయితీకి మారుపేరైన మీరు అందరి మన్ననలు పొందాలని ఆశిస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజలకు సేవలు అందించే భాగ్యం కలుగడం అభినందనీయమని అన్నారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల కృష్ణను, ప్రజాభూమి రిపోర్టర్ ఎం సత్తిబాబు, శుభోదయ రిపోర్టర్ వై నాగేంద్రబాబు కలిసి ఘనంగా సన్మానించి దేవుని ఆశీస్సులతో అద్భుతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందాలని కోరారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరం: సిడిపిఓ పూర్ణిమ

ప్రజా భూమి జగ్గంపేట



తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమని సిడిపిఓ ఎం పూర్ణిమ పేర్కొన్నారు. అయితే మండల కేంద్రమైన జగ్గంపేట మరియు మన్యంవారిపాలెం గ్రామంలో శుక్రవారం తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ వారోత్సవం కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు మరియు కుటుంబ సభ్యులకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. అందులో భాగంగానే ముర్రు పాలు రోగనిరోధక శక్తిని పెంచుతుంది అని ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది అని,పీల్చేకొద్దీ తల్లిపాల ఉత్పత్తి పెరుగుతుంది అని తల్లి బిడ్డ బంధం పెరుగుతుంది అని తల్లికి రక్తస్రావం తగ్గుతుంది అని పలు అంశాలపై వారికి పూర్ణిమ వివరించారు. మరి ముఖ్యంగా ఈ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు ఈనెల ఏడో తేదీ వరకు జగ్గంపేట గండేపల్లి మరియు కిర్లంపూడి మండలం లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలోనూ నిర్వహిస్తున్నామని అన్నారు. చివరగా గ్రామంలో ర్యాలీ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మన్యవారిపాలెం గ్రామ సర్పంచ్, అంగన్వాడి సూపర్వైజర్లు అమ్మాజీ, సునీత, మహిళా పోలీసులు, , ఆశ వర్కర్లు, తల్లులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ వన్ ఫిల్టర్ వాటర్, వాటర్ సర్వీసింగ్ సెంటర్ ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట





గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శివారు జాతీయ రహదారి వద్ద ఐ వీరబాబు, నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వన్ ఫిల్టర్ వాటర్, వాటర్ సర్వీసింగ్ సెంటర్ లను జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వసక్తితో పైకి రావాలని ఉద్దేశంతో వీరబాబు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వన్ శుద్ధి చేసిన మంచినీరు పంపిణీ కేంద్రంతోపాటు వాటర్ సర్వీసింగ్ సెంటర్ ని కూడా పెట్టి తను జీవిస్తూనే మరికొందరికి జీవనోపాధి కల్పించడం చాలా అభినందించదగ్గ విషయమని వీరబాబు ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి పొందే విధంగా అడుగులు వేయాలని దానికి ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. వీరి నూతన వ్యాపారం దినదిన అభివృద్ధి చెంది మరి అంత ఉన్నత స్థితికి వెళ్లాలని దీవించారు. మరో అతిథి కందుల చిట్టిబాబు మాట్లాడుతూ తన కాళ్ళపై తాను నిలబడాలని ఉద్దేశంతో చేస్తున్న ఈ యొక్క చిరు ప్రయత్నం విజయవంతమై పలువురికి ఉపాధి కల్పించే స్థాయికి వీరబాబు వెళ్లాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో రాగంపేట సొసైటీ చైర్మన్ కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మురారి ఉప సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి అధ్యక్షు కురుకూరి వీర వెంకట చౌదరి, కంటే సురేంద్ర, కందుల వినయ్, ఉండవల్లి వరప్రసాద్. మండపాక అప్పన్న దొర,పైడిమళ్ల సురేంద్ర, యం యోబు ,లాజరస్, వెలిశెట్టి రాంబాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ధర్మ పరిషత్ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా, హిందువుగా మారిన బోద శివ భద్ర రావు కు సత్కారం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట గ్రామానికి చెందిన బోధ శివ భద్ర రావు తన తప్పును తెలుసుకొని పరివర్తన చెంది క్రిస్టియన్ మతం వీడి తిరిగి సొంత ఇంటికి హిందూ ధర్మంలోకి సనాతన ధర్మం విలువలు సాంప్రదాయాలు తెలుసుకొని, మనం మన పూర్వీకులు హిందూ ధర్మంలోని పుట్టాము మన దేశం హిందువు దేశం హిందువుగా ఉంటేనే ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు అలాగే ధర్మ మార్గంలో నడుస్తాము మంచి ఆలోచనలు మంచి ప్రవర్తన మంచి బుద్ధి కలుగుతుందని తెలుసుకొని కుటుంబ సమేతంగా హిందూ ధర్మం లోకి రావడం జరిగింది ,వారిని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ముందుగా సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద వారికి ప్రత్యేక పూజలు చేయించి, భారతీయ ధర్మ పరిషత్ ఆఫీస్ దగ్గర, వారిని సత్కరించి వారు ధర్మ మార్గంలో సనాతన ధర్మం వైపు నడవాలని మానవ జీవితాలను మార్చగలిగే శక్తివంతమైన భగవద్గీత పుస్తకం వారికి ఇచ్చి వారిని ధర్మ మార్గంలో ధర్మ రక్షణకై సనాతన ధర్మం కోసం పాటుపడాలని కోరుతూ వారిని అభినందించి శివ కుమార్ మాతోపాటు హిందూ ధర్మ మార్గంలో సనాతన ధర్మం వైపు నడవాలని కోరుతూ వారిని నాగేంద్ర చౌదరి అభినందించారు. ముందుగా దేశంలోని వివిధ హిందూ దేవాలయాలు దర్శించుకున్నామని అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచిన నాగేంద్ర చౌదరి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించిన శివ భద్ర రావు. ఈ కార్యక్రమంలో బద్ది సురేష్, రెడ్డి సాయి, ప్రసాద్, ముచ్చుపల్లి వీర్రాజు, సాయికుమార్, స్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్లు, ప్లాట్లకు ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తులకు అవకాశం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయితి పరిధిలో అనధికార లేఅవుట్లలోని ప్లాట్లు మరియు అనధికార స్థలములు కొనుగోలు చేసిన వాటికి 26-7-2025 నుండి 90 రోజులలో ఏలేశ్వరం నగర పంచాయితి నందు ఆన్లైన్లో ఎల్ఆర్ఎస్ వెబ్సైట్ నందు ధరఖాస్తు చేసుకోవలసినదిగా మున్సిపల్ కమీషనర్ యం సత్యనారాయణ తెలిపారు. దీనిలో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ఆంధ్రప్రదేశ్ జిఓఎంఎస్ నెం. 134 ద్వారా అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్లు క్రమబద్దీకరణ రూల్స్ 2020ను సవరణ చేస్తూ ఆర్డర్ జారీ చేయడం జరిగిందని, కావున నగర పంచాయితిలోని .30-06-2025 కి ముందు ఎవరైన అనధికార లేఅవుట్లో ప్లాట్లు మరియు అనధికార స్థలములు కొనుగోలు చేసి ఉంటే ధరఖాస్తు చేసుకొనవలసినదిగా ఆయన తెలిపారు. ఈ ధరఖాస్తులను జిఓ ప్రకారం పరిశీలించి, ఫీనలైజేషన్ చార్జిలు మరియు సదరు స్థలముకు 14శాతం మార్కెట్ వాల్యూ (ప్రస్తుతం ది.30-06-2025) ప్రకారం చార్జీలు చెల్లించిన స్థలమును క్రమబద్దీకరణ చేయుటకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు.

# మోసకారి జగన్ జైలుకెళ్లడం ఖాయం....

## వైసీపీ కాలగర్భంలో కలిసిపోతుంది.....

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....


ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



అవినీతి బురదలో కూరుకు పోయిన వైసీపీ నాయకులు తమ బురదను ప్రజారంజకంగా పాలిస్తున్న కూటమి ప్రభుత్వంపై చల్లాలని చూస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు. శుక్రవారం ఆత్రేయపురం మండలం తాడిపూడి గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మోసాల జగన్ అవినీతి కేసుల్లో త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజారంజకంగా పరిపాలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. 2019లో పింఛన్ల మొత్తాన్ని రూ.3000 చేస్తానని నమ్మబలికి తీరా అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతాను అంటూ మోసం చేసిన ఘన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని ఒకేసారి పెంచిందని, ఒకే దఫాలో రూ.7వేలు అందించిందని, నెలనెలా 4వేల రూపాయలు అందిస్తుందని అన్నారు. అమ్మ ఒడి కుటుంబంలోని అందరి విద్యార్థులకు వేస్తానని చెప్పి మోసం చేసి ఒక్కరికే వేసిన ఘనత జగన్ ది అయితే, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. రైతు భరోసాలో సైతం జగన్ రైతుల్ని మోసం చేశారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాల అమలులో నాడు వైసిపి అబద్ధాలు చెబితే, కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లు అమలు చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు తాము ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని, ఒక్కొక్క పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తున్నామని రేపు అన్నదాత సుఖీభవ అమలవుతుందని, త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగ భృతి కూడా అమలవుతాయని ఎమ్మెల్యే బండారు వ్యాఖ్యానించారు. కూటమి పాలన చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అవాకులు చవాకులు పేలుతున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకుల మాయపు మాటలు, మోసపు మాటలు ప్రజలు నమ్మే రోజులు పోయాయన్నారు. గురువింద గింజ తన నలుపు తెలుసుకోలేనట్లు అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ నాయకులు, కూటమి పాలనపై, తనపై ఆరోపణలు చేయడం, అవినీతి చక్రవర్తిగా పేరుగాంచిన వ్యక్తి ప్రభుత్వంపై, తనపై విమర్శలు చేయటం హాస్యాస్పదమన్నారు. అవినీతి చక్రవర్తి అవినీతి చరిత్ర ఏమిటో ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్ని విమర్శలు చేసిన బండారు సత్యానందరావు మౌనంగా ఉంటారు..కుక్కలు మొరుగుతున్నాయిలే అని చూస్తూ ఊరుకుంటారని అనుకోవడం ఇకనుంచి కుదరదన్నారు. అవాకులు చవాకులు పేలితే తగిన విధంగా బుద్ధి చెబుతామన్నారు.

# గ్రామపంచాయతీ లకు 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



మన డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మంజూరు చేసిన 1121 కోట్ల రూపాయలు పంచాయితీ నిధులను దారి మళ్లించేసారు ఇది నిజమేనా! గతంలో పంచాయితీలకు నిధులు ఇవ్వడం లేదని చెప్పి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై బురద చల్లేవారు. మరి ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. గ్రామ పంచాయితీల నిధులను దారి మళ్లించిన కూటమి ప్రభుత్వం అని ఆరోపించారు.గత సంవత్సరం డిసెంబర్ నెలలో గ్రామ పంచాయితీలకు విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఇప్పటివరకు గ్రామపంచాయతీ ఖాతాలకు జమ కాలేదని అక్షేపించారు.నిధులు లేక గ్రామపంచాయతీలలో మరుగుడు పడిన అభివృద్ధి లోపిస్తున్న పారిశుధ్య పనులని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో గత ఆరు నెలలు జీతాలు లేని పంచాయితీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పరిస్థితి ని అర్థం చేసుకొని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయంపై నోరు విప్పాలని కోరారు.అసలే ర వర్షాకాలంలో గ్రామాలకు గ్రామాలే మంచాన పడుతూ ఉంటాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన 1000 కోట్ల రూపాయలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితం నిర్ణయాలతో వచ్చే పరిస్థితి కనబడడం లేదని విమర్శించారు. .కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పాలన లో గ్రామీణ అభివృద్ధి కుంటుపడింది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు రావలసిన ఆ 15 వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుచున్నాము. గ్రామాల అభివృద్ధి చెందితే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది. గ్రామాల అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు

ప్రజాభూమి
రాజమహేంద్రవరం

## భూపరిపాలనలో రెవెన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషించాలి

### ఇన్ చార్జి డి ఆర్ ఓ కె మాధవి



ప్రజాభూమి అమలాపురం

భూపరిపాలనను సమర్థవంతం గా నిర్వహిం చేందుకు రెవిన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని స్థానిక ఆర్డిఓ ఇన్చార్జి డిఆర్ఓ కె మాధవి అన్నారు. ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు వివిధ రెవెన్యూ సెక్షన్ల సూపరింటెండెంట్లు సిబ్బందితో సమావేశం నిర్వహించి వివిధ అంశాల ప్రగతిని సిబ్బంది ఏ ఏ విధులు బాధ్యతలు నిర్వహిస్తున్నది వివరాలు తెలుసుకున్నారు. జిల్లా ప్రభుత్వ పరిపాలన లో రెవెన్యూ వ్యవస్థ చాలా కీలకమైనదని కావున వివిధ రెవెన్యూ సెక్షన్ల అధికారులు విధి నిర్వహణ పట్ల సకాలంలో స్పందించి కేటాయించిన విధులను నిర్దేశిత కాలవ్యవ ధిలో పూర్తి చేయాలన్నారు . జిల్లాలో రెవెన్యూ వ్యవహారా లను పర్యవేక్షించే ప్రధాన బాధ్యత జిల్లా రెవెన్యూ అధికారిదేనని ఆమె అన్నారు రెవెన్యూ పరిపాలన,భూ రికార్డులు నిర్వహణ.ల్యాండ్ రెవెన్యూ నీటి తీరువా పన్నులు వసూలు.తో పాటుగా, పట్టా దారు పుస్తకాలు, ఫిర్యాదుల పరిష్కారం.భూ రీ సర్వే, సరిహద్దుల ఖచ్చితతను నిర్ధారించడం. అసైన్డ్ ల్యాండ్ వ్యవహా రాలు ప్రభుత్వ భూముల కబ్జాల నివారణ. అసైన్డ్ ల్యాండ్ వినియోగంపై పర్యవేక్షణ ఉండాలన్నారు. అనుమతులు మరియు ధృవీకరణలు వారసత్వ ధృవీకరణలు తో పాటుగానివాస, కుల ఆదాయ , సర్టిఫికెట్లు జారీ,.ప్రకృతి విపత్తుల సమయంలో సహాయ చర్యలు.నష్టాల అంచనా వేసి నివేదికలు తయారు చేయడం. ముంపు బాధితుల పునరావా సం వంటి పనులు, ప్రత్యేక సంక్షిప్త ఎన్నికల జాబితా తయారీ విధుల పట్ల మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక విదేశాలు వెళ్లి స్థిరపడి కుటుం బాలను పోషించుకోదలచిన వారికి దిక్సూచి మార్గ దర్శకంగా నెలకొల్పిన కోనసీమ వలస దారుల కేంద్రం ద్వారా విదేశాలు వెళ్లే వారికి సౌకర్యవంతం చేసి మార్గ నిర్దేశం చేసేందుకై వలసదారుల కేంద్ర సిబ్బందికి కృషి చేయాలని కేంద్రం నోడల్ అధికారి కె మాధవి సూచిం చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వర రావు, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, రెవెన్యూ సిబ్బంది, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి అమలాపురం

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా పథకం పంపిణీ చేయడం జరుగుతుందని అమలా పురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు.అమలాపురం పట్టణం సావరం లో ని వితంతు పింఛన్లను శుక్రవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదరిక నిర్మూలనకు కట్టుబడి వుందన్నారు. ప్రతీ అర్హులుకు పింఛను అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్. అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి నేతాజీ, కృష్ణ, అబ్బాయి వెంకన్న, జనసేన నాయకులు ఆర్ డి ఎస్ ప్రసాద్, మాకిరెడ్డి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## లివరీ దుప్పట్లుపై మజూరీ పెంపుకు చేనేత కార్మికులు హర్షం.

### ఫ్రభుత్వానికి కృతజ్ఞతలు చైర్మన్ సత్య ప్రకాష్.



ప్రజాభూమి,రామచంద్రపురం.

చేనేత కార్మికులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు లివరీ దుప్పట్ల మజూరు పెంచడం పట్ల చేనేత కార్మిక సంఘాలు వర్షం వ్యక్తం చేశాయి ఈ మేరకు శుక్రవారం లివరి చేనేత కార్మిక సంఘాల ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ దొంతంశెట్టి సత్య ప్రకాష్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళిశాఖామాత్యులు సవిత గతంలో చేనేత కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు లివరీ దుప్పట్ల మజూరీ రు.100/-లకు పెంపుచేసి గత నెల బకాయిలను కూడా చెల్లించుటకు ఆఫ్కో, మంగళగిరి నుండి ఆదేశాలు అందాయన్నారు. ఈ పెంపును రాష్ట్రంలోని లివరీ సంఘాలన్నీ అమలు చేయుట జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ పెంపుదల కారణంగా కుటుంబానికి సుమారు 2, వేల రూపాయల నుండి రు.3, వేల రూపాయల వరకు నెలకు ఆధాయం పెరుగనుందనిఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా చేనేత జౌళిశాఖామంత్రి సవిత , చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం నిమిత్తం కృషి చేస్తున్న స్థానిక మంత్రి వాసంశెట్టి సుభాష్ , చేనేత కమీషనర్ రేఖారాణి లకు ఈసందర్భంగా ఆయన చేనేత కార్మిక సంఘాలు తరపున కృతజ్ఞతలుతెలియజేసారు. అలాగే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి చేనేత కార్మికులు ఈసందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చేనేతలందరూ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చైర్మన్ సత్యప్రకాష్ పేర్కొన్నారు..

## విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై సిఐ అవగాహన.





ప్రజాభూమి,రామచంద్రపురం .

రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సును సిఐ వెంకటనారాయణ శుక్రవారం నిర్వహించారు .ప్రిన్సిపల్ ఏ వీరన్న మాస్టారు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ సెల్ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉంటూ చదువు పైన దృష్టి సారించాలన్నారు విద్యార్థి జీవితంలో కీలకమైనది ఇంటర్ విద్యను గుర్తు చేసుకోవాలన్నారు. చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ వ్యక్తిత్వాన్ని మంచిగా ఉంచుకోవాలన్నారు తద్వారా చదువు పైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లు ప్రాతిపదికన బాలురు బాలికలకు ప్రభుత్వ ఉద్యోగం ఎలా వస్తుందో ఏ విధంగా కష్టపడాలో మార్కులు ఏ నిష్పత్తిలో రావాలో చక్కగా వివరించారు .ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు దిలీప్ కుమార్ సునీత కుమార్ హసేన్ వెంకటేష్ వెంకటరెడ్డి కల్పన లలిత జ్యోతి అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో 76 నూతన వితంతు పెన్షన్లు మంజూరు.

### 3 లక్షల 4 వేలు అదికారులు , నేతలు,పంపిణీ



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలో నూతనంగా 76 వితంతు పెన్షన్లు మంజూరు కాగా వాటికి మూడు లక్షల నాలుగు వేల రూపాయలు ఆయా చోట్ల పంపిణీ చేసినట్లు పురపాలక కమిషనర్ కె.వి.ఆర్.ఆర్ రాజు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు ఈ మేరకు శుక్రవారం సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగా ఆగష్టు నెల పింఛన్లను పట్టణములోని అన్నీ వార్డులలో సచివాలయం సిబ్బందిచే పంపిణీ చేయుట జరిగిందని పేర్కొన్నారు ఇందులో క్రొత్తగా 76 వితంతు పింఛన్లలకు గాను రూ.304000 రూపాయలు ప్రభుత్వము మంజూరు చేసిందన్నారు. మంజూరయిన వితంతు పింఛన్లను సంభదిత పింఛను ధారులకు చప్పిడివారి సావరం నందు గల 7వ సచివాలయం పరిధిలో 8 మంది పింఛను ధారులకు పంపిణీ చేయుట జరిగిందని అన్నారు. పంపిణీ కార్యక్రమం నందు మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి , మంత్రి తండ్రి శ్రీ వాసంశెట్టి సత్యం , 14వ వార్డు కౌన్సిలర్ బాసిన నాగమణి ,15వ వార్డు కౌన్సిలర్ పోతంశెట్టి వెంకట శ్యామలత ,16వ వార్డు కౌన్సిలర్ పెంటపాటి దేవి ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటుగా మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్ ఆర్ రాజు , అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సామాజిక భద్రతతో ఎన్టీఆర్ భరోసా

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతో పాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని వినూత్న విధానాల ద్వారా పలు కార్యక్రమాలు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘ పరిధిలోని జను పల్లి లో 30వ వార్డు ఒకటవ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా అధికారులతో కలిసి నూతనంగా మంజూరు కాబడిన వితంతువులకు వికలాంగుల కు వయోవృద్ధులకు పింఛన్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటిం టికి వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లు అందిస్తున్న ప్రక్రి యను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారు లకు పెన్షన్ మొత్తం సరైన విధంగా అందుతుందా. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవకత వకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా జవాబు దారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్దిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.స్థానిక పురపాలక సంఘ కమిషనర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయ దంలో మొత్తం సమయం, కృషిని పెంచారన్నారు.. సిబ్బంది, వేగంగా, సజావుగా ఈ పంపిణీ చేసేందుకు జాగ్రత్తగా పనిచేస్తున్నా రన్నారు ఈ పింఛను పంపిణీ కార్యక్ర మం ద్వారా అర్హులైన ప్రతి వ్యక్తికి ప్రభుత్వ భరోసా అందు తుందన్నారు ఇంటి వద్దకే పింఛన్లను గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేయ దంతోపాటు ప్రజల్లో ఉన్న సంతృప్తి స్థాయిని ప్రభు త్వం ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా లబ్ధిదారులకు నేరు గా ఫోన్ చేసి సర్వే చేస్తు న్నారన్నారు. .ఇళ్ల వద్దే పెన్షన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జియో ట్యాగింగ్ ద్వారా తెలుసు కుంటున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వా లనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జియో ట్యాగింగ్ విధానాన్ని తీసుకొచ్చింద న్నారు. మరోవైపు ప్రజాప్రతి నిధులు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తు న్నారన్నారు. ఈ సంద ర్భంగా ప్రతి నెలా పెన్షన్అందు తున్నది లేనిది ఇతర సమస్య లను అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో డి ఆర్డిఏ పిడి సాయినాథ్ జైచంద్ర గాంధీ, వార్డ్ కౌన్సిలర్ ఎన్నాబత్తుల పద్మ, పురపాలక సంఘ డి ఈ సత్యనారాయణ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదవారి బతుకులకు ఆసరా ఎన్టీఆర్ భరోసా.

### దేశంలో అత్యధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే

ప్రజాభూమి,రామచంద్రపురం.



నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా, కొత్త స్పౌజ్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. స్థానిక చప్పిడివారి సావరంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు పంపిణీతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు ల బి ధ కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపీడీవో పద్మజ్యోతి, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## పెన్షన్ తోపాటు మొక్కలు అందించిన సర్పంచ్ సతీష్ రావు

### హసన్ బాధలో కూటమి నేతలు ఆధ్వర్యంలో పంపిణీ.

### గ్రామంలో నా ఆస్తి నా హక్కు స్వమిత్ర సర్వే పై అవగాహన.





ప్రజాభూమి,
రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో ఇటీవల మరణించిన పెన్షన్ దారుల స్థానంలో కొత్తగా మంజూరైన విధంతువుల పెన్షన్లు పెన్షన్ దారులకకు ఆయా చోట్ల ఇంటికి వెళ్లి కూటమి నేతలు అందజేశారు.ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, కూటమి నాయకులు నాయకులు గొల్లపల్లి సుబ్బారాయుడు, చోడిశెట్టి పాండు,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వైస్ చైర్మన్ కర్రి సత్యవేణి, సెక్రటరీ సబ్బిళ్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం, రెవెన్యూ, అంగన్వాడి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ సతీష్ రావు పెన్షన్ దారుల ఇంటి వద్ద వాళ్ళచే మొక్కలను నాటించి, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలను కోరారు. ఈసందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన నా ఆస్తి నా హక్కు స్వమిత్వ సర్వే గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ గ్రామ సభ నిర్వహించారు. మన ఆస్తి భద్రత కొరకు ఈ సర్వే ఎంతగానో దోహద పడుతుందని గ్రామస్థులు సర్వే విషయంలో సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బిళ్ల ప్రసాద్ రెడ్డి, వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు వార్డ్ సభ్యులు,సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లపైనే ఐదేళ్లలో రూ.1,80,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం

### దేశంలో సంక్షేమానికి పెద్దపీట వేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### - జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం




సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నెలకు కేవలం పింఛన్లపైనే రూ.3,000 కోట్ల వరకు వ్యయం చేస్తున్నదే దీనికి నిదర్శనమని తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అనపర్తి మండలంలో శుక్రవారం నిర్వహించిన నూతనంగా మంజూరైన వితంతు (స్పౌస్) పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన , ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ... "ప్రతి నెలా 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణాన్ని కలిగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా పింఛన్లు అందజేస్తుండటం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అనురాగాన్ని చాటుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.

ప్రస్తుతం నెలకు ?3,000 కోట్ల చొప్పున, సంవత్సరానికి ?36,000 కోట్లు, ఐదు సంవత్సరాల్లో ?1,80,000 కోట్ల రూపాయలను కేవలం పింఛన్లపైనే ఖర్చు చేస్తున్నాం. ఇది సంక్షేమంపై కూటమి ప్రభుత్వ నిబద్ధతకు స్పష్టమైన ఉదాహరణ" అ ని వివరించారు.భాగస్వామి (స్పౌస్) పింఛన్లు ?4,000 చొప్పున మొత్తం 1,09,000 మందికి మంజూరయ్యాయని తెలిపారు. గతంలో ?200 పింఛన్ను చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ?2,000కు పెంచారని, దాన్ని ?3,000కు పెంచేందుకు గత ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని గుర్తుచేశారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత 3వేల పెన్షన్ నాలుగు వేలకు పెంచి , మూడు నెలలకు చెందినా పెంచిన మొత్తాన్ని ఒకే సారి ఇవ్వడం జరిగిందన్నారు.

పింఛన్లతోపాటు అన్నా క్యాంటీన్లు, తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు అమలులో ఉన్నాయని చెప్పారు.ఆగస్టు 2 నుంచి రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు జమ అవుతాయని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు.కూటమి ప్రభుత్వం చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య రీతిలో పనిచేస్తోందని, ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరీ, నిమ్మకాయల చినరాజప్ప మాజీ ఎమ్మెల్సి యనమల రామకృష్ణుడు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## దాకే ప్రణవి కి మేనేజ్మెంట్ లో పిహెచ్.డి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ లోని డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ నుండి దాకే ప్రణవి పిహెచ్.డి. పూర్తి చేశారు. శుక్రవారం యూనివర్సిటీలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ప్రణవి కి పిహెచ్.డి. అవార్డు కాపీని అందజేసి అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ దాకే ప్రణవి "ఆంధ్రప్రదేశ్ లోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ప్రాంతాల్లో వనవాసుల సామాజిక - ఆర్థిక స్థితిగతులపై సంక్షేమ పథకాల ప్రభావాన్ని మూలంకన్యం" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారని చెప్పారు. డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి ఆచార్య ఎన్.ఉదయ్ భాస్కర్ మార్గదర్శకంలో ప్రణవి పిహెచ్.డి. పూర్తి చేశారని తెలిపారు. ప్రభుత్వ పథకాల వల్ల జీవనోపాధి, విద్యా, ఆరోగ్యం, ఆదాయ స్థిరతలపై వచ్చిన మార్పులను విశ్లేషించారని చెప్పారు. ఆదివాసీ అభ్యున్నతికి మరియు ప్రజా విధాన రూపకల్పనకు ఈ పరిశోధనా ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. గిరిజనాభివృద్ధికి సంబంధించిన చక్కని పరిశోధన చేసిన ప్రణవి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, ప్రిన్సిపల్ ఆచార్య డి జ్యోతిర్మయి, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ డీన్ డా. పి.విజయనిర్మల, గైడ్ ఆచార్య ఎన్ ఉదయభాస్కర్ మరియు విభాగ అధ్యాపకులు ప్రణవికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాభూమి



## సిపిఐ ఆధ్వర్యంలో 5వ తేదీన స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కరెంట్ ఆఫీస్ వద్ద నిరసన ధర్నా

### చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి సిపిఐ డిమాండ్




ప్రజాభూమి పోరుమామిళ్ల : విద్యుత్ ఛార్జీల పెంచడం, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి కేశవులు పట్టణంలోని ప్రతి షాపు యజమానులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను వ్యతిరేకించాలని కరపత్రాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక పోరుమామిళ్ల గ్రామపంచాయతీ నుండి ప్రతి షాపు యజమాని మంగళవారం జరిగే ధర్నాకు సంఘీభావం తెలియజేయాలని అలాగే ఈ నిరసన ధర్నాకు మండలంలోని ప్రతి ఒక్కరూ కూడా హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి వాటి వల్ల నష్టం జరుగుతుందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పిన మాటలు నీటి మాటలేనా అని వారన్నారు. రాష్ట్ర ప్రజలకు మండల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు పరచకపోతే భవిష్యత్తులో పార్టీలకు పుట్ట గతులు ఉండవని వారు అన్నారు ఐదో తేదీ మంగళవారం జరిగే నిరసన ధర్నాకు దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, మండల ప్రజలు ప్రతి ఒక్కరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు మండల ప్రజానీకానికి కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ, ఇన్సాబ్, మహిళా సంఘాలు తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు సనమాల చెన్నయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి సఫా, చాంద్ భాష , విష్ణు, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, వెంగయ్య, విశ్వాసమ్మ, షాహిదా, ఆదెమ్మ, గురమ్మ బాలమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో జాబ్ సాధించిన పోరుమామిళ్ల యువకుడు ఇర్ఫాన్



ప్రజాభూమి పోరుమామిళ్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ ఫలితాలలో పోరుమామిళ్ల టౌన్ ఉద్దికట్ట వీధి కీ చెందిన రాజసాహెబ్ ఉస్మాన్ మునీర్ కుమారుడు రాజా సాహెబ్ ఇర్ఫాన్ 133 మార్కుల తో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు, బంధువులు, ఆనందం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖలో ఎంపిక అవడం పట్ల ఉద్దీకట్ట వీధి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇర్ఫాన్ అన్న అయిన రాజాసాహెబ్ అజహరుద్దీన్ కూడా పోలీసు డిపార్టుమెంటు నందు కానిస్టేబుళ్ గా కలసపాడు నందు విధులు నిర్వర్తిస్తున్నారు.

## జడ్పీటీసీ ఉప ఎన్నికకు ప్రారంభమైన ఇంటింటి ప్రచారం

### కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు రంగంలోకి దిగిన నాయకులు



ప్రజా భూమి ఒంటిమిట్ట: జడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా ఒంటిమిట్ట మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజగుడి పల్లి నుంచి శుక్రవారం ఇంటింటి ప్రచారానికి తెరలేపింది. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రజల్లో విశ్వాసం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వై కా పా జడ్పిటిసి అభ్యర్థి ఇరగమ్ రెడ్డి సుబ్బారెడ్డి తో పాటు రాజంపేట శాసనసభ సభ్యుదు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఇతర వైకాపా నేతలు సురేష్ బాబు, ఆకేపాటి వేణు గోపాల్ రెడ్డి, మేకపాటి నందకిశోర్ రెడ్డి, శివారెడ్డి, సిగే భాస్కర్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, శివ శంకర్, మైనార్టీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, జగన్నాథం, సర్పంచ్ లక్ష్మి నారాయణ రెడ్డి, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.ప్రచారంలో నాయకులు మాట్లాడుతూ %-% గత పాలనలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేశారు. ఆ నిధుల వల్ల లబ్ధి పొందిన ప్రతి కుటుంబం తమ పార్టీపై మళ్లీ విశ్వాసం చూపుతుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక స్థాయిలో అభివృద్ధి, పారదర్శక పాలనకు తమ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రజలు కూడా ఇంటింటి ప్రచారానికి మెచ్చి స్పందించినట్లు, స్థానిక నాయకులు తెలిపారు. వచ్చే రోజుల్లో మిగిలిన గ్రామాల్లో కూడా విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు.

## ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికకు టిడిపి అభ్యర్థిగా బొడ్డే వెంకటరమణ నాయుడు నామినేషన్




ప్రజా భూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొడ్డే వెంకటరమణ నాయుడు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీమతి ఓబులమ్మకి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాజకీయంగా బొడ్డే వెంకటరమణ నాయుడు కుటుంబానికి విశేషమైన నేపథ్యం ఉన్నది. ఆయన కుటుంబ సభ్యులు సర్పంచ్‌గా, గతంలో ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ అనుభవంతో కూడిన సామాజిక సేవా నేపథ్యం కలిగిన అభ్యర్థిగా వెంకటరమణకు ప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగి ఉండడం రాజకీయ అనుభవం దృష్టిలో ఉంచుకొని జడ్పిటిసి ఉపాయానికి నామినేషన్ వేయడం జరిగిందిఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు మేడ విజయ శేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, చెప్పిడి మహేష్ నాయుడు (రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి) టిడిపి నాయకులు పాමూరు సుబ్రహ్మణ్యం, టిడిపి యువ నాయకుడు వినోద్ కుమార్ రెడ్డి, రాజు,తదితర నాయకులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్ధతు తెలిపారు.

## గోడ కరపత్రాలు విడుదల చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం

ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ గోవింద మాంబా సమేత విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవం కనుల విందుగా బ్రహ్మంగారిమఠం నందు 6 బుధవారం జరుగును..ఆ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఏకాబత్తుని జగన్మోహన్ ఆచారి సంఘ నాయకులు నారోజు శ్రీనివాసాచారి. ముత్తులూరి బాల నరసింహ చారి. కాకునూరి కృష్ణమాచారి. బాణాల వీరాచారి. కత్తెర గండ్ల వెంకటసుబ్బయ్య చారి. నా రోజు వెంకటరమణాచారి తదితర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆవిష్కరించడం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవానికి కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా అందరూ హాజరై స్వామి కృపకు పాత్రు లగుదురని సంఘ నాయకులు కోరారు.



## పులివెందులలో జడ్పిటిసి గెలిచి చంద్రబాబు నాయుడుకు కానుకగా అందిస్తాం

### పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల: పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గెలుపును కానుకగా ఇవ్వనున్నామని పులివెందు ల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ జడ్పిటిసి స్థానానికి గురువారం మధ్యాహ్నం 1:28 నిమిషాలకు నామినేషన్ దాఖలు చేయను న్నామన్నారు.నా సతీమణి లతా రెడ్డి ,నా తమ్ము డు జయభరత్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు.ఈ ఎన్నిక తెలుగుదేశం పార్టీ బలోపితానికి ఎంతో తోడ్పడుతుంది అన్నారు.పులివెందులలో ఏ చిన్న అవకాశం వచ్చినా కూడా తెలుగుదేశం పార్టీ సద్వి నియోగం చేసుకుంటుంది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడినప్పుడు నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు.పింఛన్లు మూడు వేల రూపాయల పెంపు, రైతులకు డ్రిప్ పైపులు,ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ ఆగస్టు 15 నుంచి మహిళల కు ఉచిత బస్సులు కూడా అందుబాటులోకి రానున్నాయి అన్నారు. రైతులు తోటల దగ్గరికి వెళ్ళేందుకు రోడ్లు కూడా వేయించడం జరిగింది అన్నారు. రోడ్లు వేస్తే నష్టం వస్తాదని గత ప్రభుత్వం లో వదిలేస్తే ఈ ప్రభుత్వంలో మాజీ పట్టణ అధ్యక్షు డు వెంకట రామిరెడ్డి ముందుకు వచ్చి రోడ్లను వేయించడం జరిగింది అన్నారు.రైతులకు ఇబ్బం దులు కలగకుండా చూడడమే పార్టీ సిద్ధాంతం అన్నారు. ఇక్కడ గెలిచి ముఖ్యమంత్రి చంద్రబాబుకి కానుకగా ఈ గెలుపును అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఈశ్వర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గంగాధర,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



ప్రజాభూమి పులివెందుల (తొండూరు) మండలంలోని మదూరు గ్రామం ఎస్సీ కాలనీలో టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి),తొండూరు మండల పరిశీలకులు మారెడ్డి జయభరత్ రెడ్డి,తొండూరు మండల అధ్యక్షులు వెన్నపూస శివ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీకి టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పింఛన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరు చాలా సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్న వారికైనా జీతాలు కొంచెం లేటుగా పడతాయేమో గాని పింఛన్ తీసుకుంటున్న వారికి మాత్రం కచ్చితంగా ఒకటి వ తేదీనే పింఛన్ ఇస్తున్న చంద్రబాబునాయుడు కు వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నవారు కృతజ్ఞ తలు తెలియజేస్తున్నా రన్నారు.ఒక నెల 1వ తేదీ ఆదివారం వస్తే గనుక ముందు రోజు 31వ తేదీ శనివారమే ఇస్తున్నారు. అని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మదూరు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండల అభివృద్ధికి స్వతంత్ర అభ్యర్థిగా నా పోరాటం - మధు స్వామి



ప్రజాభూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట: రాముని కటాక్షం అందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ఆశీస్సులతో ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు మధు స్వామి తెలిపారు. అక్రమాలకు, అధర్మానికి వ్యతిరేకంగా తాను ధర్మ పరిరక్షణ కోసమే బరిలోకి దిగుతున్నానని స్పష్టం చేశారు.ఈనెల 12న జరగనున్న ఎన్నికల్లో తనను గెలిపించి, ఓటుతో ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. "ప్రజలే దేవుళ్లు, దేవాలయమే సమాజం" అన్న సూత్రంతో ఆయన సేవాభావంతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు.20 ఏళ్ల పాటు పత్రికా రంగంలో పనిచేసిన అనుభవంతో మండలంలోని ప్రజా సమస్యలపై విశ్లేషణాత్మకంగా స్పందించి, అభివృద్ధి దిశగా కృషి చేస్తానని మధు స్వామి హామీ ఇచ్చారు. గతంలో ఎన్నో ఆశలతో ఎన్నుకున్న నాయకులు అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన తరుణంలో, తాను అంతఃకరణ శుద్ధితో ప్రజల మేలు కోసం సేవ చేయనున్నట్లు వివరించారు.ఒంటిమిట్ట మండల అభివృద్ధికి నడుం బిగించానని, ప్రజలు తనకు ఓటు రూపంలో ఆశీర్వాదం ఇవ్వాలని మధు స్వామి కోరారు.

## నిరుపేద మహిళకు కానిస్టేబుల్ ఉద్యోగం

### ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



ప్రజాభూమి, పులివెందుల: పట్టణంలోని వెంకటాపురం కాలనీలో నివాసముం టున్న పచ్చి టెంకాయలను అమ్ముకుని జీవనం సాగిస్తున్న సాకే నాగార్జున, నాగేశ్వరి దంపతుల కుమార్తె సాకే నీరజకు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం వరించింది. శుక్రవారం వెలువడిన పోలీసు కానిస్టేబుల్స్ ఫలితాలలో నీరజ కానిస్టే బుల్ ఉద్యోగం సాధించింది. ఈమె పులివెందుల వైఎస్వీఆర్ఎం బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ, లయోలా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసి ఎంబీఏ చేయాలనుకుంది. తనకు పోలీసు ఉద్యోగంపట్ల మక్కువ ఉండటంతో అందుకోసం ప్రతిరోజు ఎంతో కష్టపడేది. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి నీరజ కచ్చితంగా పోలీసు శాఖలో జాబ్ సాధించాలని కష్టపడి చదివింది. ఎస్ఐ పోస్టుకు పరీక్ష రాయగా, ఒక్క మార్కులో చేజారిపోయింది. తన పట్టుదల వీడకుండా కానిస్టేబుల్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి 103 మార్కులు సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కైవసం చేసుకుంది. ఈమె తల్లిదండ్రు లకు ముగ్గురు ఆడపిల్లల సంతానం కావడంతో పెద్దమ్మాయికి వివాహం కాగా, రెండవ అమ్మాయి నీరజ పోలీసు ఉద్యోగం సాధించింది. మూడవ అమ్మాయి డిగ్రీ చదువుతోంది. ఆడపిల్లలను మగపిల్లల మాదిరిగా చూసుకుంటూ తమ స్థోమత పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలనుకున్నారు. తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి నీరజ పట్టుదలతో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించింది. నీరజ ఉద్యోగం సాధించడంపట్ల తల్లిదండ్రులతో పాటు పలువురు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## జడ్పిటిసి ఉపఎన్నిక స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన మారెడ్డి లతా రెడ్డి

### సమయం చూసి నామినేషన్ దాఖలు చేయించిన ఎమ్మెల్సీ



ప్రజాభూమి, పులివెందుల: పులివెందుల మండల జడ్పీటీసీ ఉపఎన్నిక స్థానా నికి పోటీ చేయాలని తెలుగుదేశం అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో పులివెందుల మండ ల జెడ్పిటిసి ఉపఎన్నిక స్థానానికి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సతీమణి మారెడ్డి లతా రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక స్థానానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ తరుపున పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )సతీమణి మా రెడ్డి లతా రెడ్డి కూటమి నాయకులు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి,రాష్ట్ర మార్కుఫైడ్ డైరెక్టర్ బీజేపీ సీనియర్ నేత వంగల శశి భూషణ్ రెడ్డి ల సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకు ముందు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గడియారంలో సమయం చూసి మధ్యాహ్నం 1: 28 గంటల సమయంలో నామినే షన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేయిం చారు. అలాగే మా రెడ్డి జయ భరత్ రెడ్డి కూడా జడ్పిటిసి ఉప ఎన్నిక స్థానానికి మా రెడ్డి లతా రెడ్డి తో పాటు నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి, మైసూరా రెడ్డి, అమర్ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అమృతం



ప్రజాభూమి, పులివెందుల: తల్లిపాలు శిశు ఆరోగ్యానికి అమృతం లాంటివని ఇంచార్జ్ సిడిపిఓ సునీత అన్నారు.శుక్రవారం పులి వెందుల 3 సెక్టార్ లోని క్రిస్టియన్ లైన్ 2 అంగన్వా డీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రాజెక్ట్ సీడీపీఓ మేడం సునీత మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అమృతం వంటివని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, అప్పుడే పుట్టిన శిశువు కి ముర్రు పాలు మొదటి టీకా తో సమానం అని, అలాగే శిశువు కి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలన్నారు. డబ్బాపాలు త్రాగించరాదని, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు తల్లిపాలు సరిగా త్రాగలేరన్నారు. అటువంటి పిల్లలకు తల్లిపాలు త్రాగించడానికి తీసుకోవలసిన జాగ్రత్త లు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యం తో పాటుగా గర్భాశయ, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తల్లులు ఆరోగ్యం గా ఉండగలరు అని ఆమె తెలిపారు. అలాగే డబ్బా పాలు త్రాగే పిల్లలలో కంటే తల్లిపాలు త్రాగే పిల్లలలో ప్రజ్ఞా స్థాయి ఎక్కువగా ఉంటుంది అని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపెర్వైసోర్ హేమలత, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, ఆశ, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జెడ్పిటిసి బరిలో తెలుగు తమ్ముళ్ల పోటీ - అభిప్రాయ బేధాల మధ్య గెలుపుకై సమిష్టి కృషి

### టిడిపి సీనియర్ నాయకుడు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య




ప్రజా భూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట: జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీలోపల ఆసక్తికర పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం బరిలో ముగ్గురు తెలుగు తమ్ముళ్లు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు.తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ విజయశేఖర్ రెడ్డి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ కుమార వెంకట నరసయ్య మద్దతుతో చింతరాజుపల్లి చెందిన బొడ్డే వెంకటరమణ నాయుడు నామినేషన్ వేయగా, దున్నుతల రఘురాం రెడ్డి, నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి కూడా టిడిపి తరపున తమ నామినేషన్లు దాఖలు చేశారు.ఒకే పార్టీ తరపున ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయడం విశేషం కాగా, అభిప్రాయ బేధాల నేపథ్యంలో వివిధ వార్తా సంస్థల్లో వస్తున్న ప్రచారాన్ని ఖండించిన టిడిపి నేతలు, పార్టీ బీ ఫారం పొందిన అభ్యర్థి గెలుపుకోసం అన్ని వర్గాల నాయకులు సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. "భిన్నాభిప్రాయాలు సహజం, కానీ గెలుపే లక్ష్యంగా అందరం కట్టుబడి ఉన్నాం" అని మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్య స్పష్టం చేశారు. జెడ్పిటిసి స్థానంలో తెలుగుదేశం విజయం సాధించి విజయ దంక మోగిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# అంగన్వాడి సెంటర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంమండలం రాయవరం అంగన్వాడిసెంటర్1నందు గజ్జలకొండ సెక్టార్.ఐసిడిఎస్ 28 పరిధిలోని కోడ్ 149 51. లో.తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా మొదటి రోజు తల్లిపాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, పాలు ఇచ్చే పద్ధతిముర్రు పాల ప్రాముఖ్యత, తల్లిపాల ఉపయోగాలు మరియు తల్లులకు పోషహర -విలువల గురించి తెలియజేయడం. జరిగింది. అనంతరం పిల్లలకు ఎత్తు.. బిరువులు చూసి తల్లులకు పోషూహారం ఉండే ఆహారాన్ని ఇవ్వడం మంచిదని అన్నారు..ఈ కార్యక్రమంలో మార్కాపురంమలేరియ యూనిట్ అఫీసర్ కె నాగేంద్ర రెడ్డి, రాయవరం-2 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ.హెల్త్ ఆఫీసర్ టి సంధ్యారాణి అంగనవాడీ టీచర్చ. కె విజయ కుమారి కె. ఎలీషమ్మఆశ కార్యకర్త వై మరియమ్మ పాల్గొనడం జరిగింది

# పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగాలకు ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు శుక్రవారం విడుదల చేసిన కానిస్టేబుల్స్ ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణంలోనినేతాజీఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ఎన్ ఐ సి ఈనందు శిక్షణ పొందిన గడ్డం నాగలక్ష్మి రోల్ నంబర్ : 4228246, గాయం బాబుల్ రెడ్డి రోల్ నంబర్ :4025733) సివిల్ కేటగిరీలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు కు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి,వీరభద్రారెడ్డి,రమణారెడ్డి,రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

# రైతులు పప్పు ధాన్యాల. సాగుపై శిక్షణ కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి కె బుజ్జి భాయ్ వెల్లడి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఆత్మ ఒంగోలు వారి సౌజన్యంతో మార్కాపురం మండలం వేములకోట గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో పొగాకు బదులుగా పప్పు ధాన్యాల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జి బాయ్ మాట్లాడుతూ పొగాకు సాగు చేస్తే సాగు చేస్తే వాతావరణం, నీరు కలుషితం అవుతుందని, భూమి ఆరోగ్యం దెబ్బతింటు చెప్పారు. పొగాకు వాడితే క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.పొగాకు పంట విస్తీర్ణం తగ్గించి, పప్పు ధాన్యాల విస్తీర్ణం పెంచవలసిందిగా తెలియజేశారు, మార్కాపురం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎన్ ఎఫ్ ఎస్ ఎం కిమ్ క్రింద పప్పు ధాన్యాలు మినీ కిట్స్ రూపంలో 100% రాయితీపై సరఫరా చేయడం జరిగింది అని తెలియజేశారు. కావున రైతులందరూ పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించి, పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం పెంచవలసిందిగా తెలియజేశారు, అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ అయిన వాణి మాట్లాడుతూ పొగాకు సాగు వలన కలిగే దుష్పరిణామాలు గురించి వివరించడం జరిగింది. పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల గురించి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తులసిరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

ప్రజాభూమి, వేంపల్లె



ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి 75 వ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక పట్టణంలోని ఆయన స్వగృహంలో తులసి రెడ్డి ని కలిసి జర్నలిస్టులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువ, పూలదండలతో తులసిరెడ్డి ని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప నాయకుడు తులసిరెడ్డి అని వారు అన్నారు. తులసిరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు రాజశేఖర్ రెడ్డి, గఫార్, కేపి. వెంకట రమణ, బీగాల రామకృష్ణ, సుబ్బారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, దొంతు సతీష్ , శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు



## వైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జ్ వైసీపీ నేత అన్నా రాంబాబుకు వైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన దీర్ఘాయుషుతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. హెూదాలకు, కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ, ఒక్క ఫోన్ చేసిన వెంటనే సమస్యపై స్పందించే నేత, తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి వారి వారి అవసరాలు తీర్చే దిశగా నేనున్నానంటూ అడుగులు వేస్తున్న మన అన్నా రాంబాబు లాంటి నీతివంతమైన నాయకుడు మార్కాపురం నియోజకవర్గానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కొందరు కావాలని ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని, కానీ అవినీతి రహిత నాయకుడు అంటేనే గుర్తొచ్చేది అన్నా రాంబాబు అని ఆయన కొనియాడ్డారు. ఇలాంటి నీతివంతమైన నాయకత్వం కాపాడుకోవాల్సివుంద ని, అందుకే పార్టీ నేతలు, కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. నిత్యం జనంలో ఉండే అన్నా రాంబాబు కు ప్రజా ఆశీస్సులు ఎల్లవేళలా తోడుంటాయని ఆయన పేర్కొన్నారు

# స్ట్రాంగ్ రూముల పరిశీలన



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో జెడ్పిటిసి ఉప ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను తాసిల్దార్ నజీర్ అహ్మద్, సిఐ చాంద్ బాషా లు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భం గా స్ట్రాంగ్ రూములలో ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పిటిసి ఉపఎన్నికల తర్వాత బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమును పరిశీలించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రి చంద్రబాబు..

## టెక్నాలజీ, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సి ఎం చంద్రబాబు.. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

ప్రజా భూమి, తిరుపతి




రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనను చిత్కారించుకుని 151 ఎమ్మెల్యే సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకను జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని, జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తన స్వగృహంలో తుడా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. అవినీతి పరులను, దొంగలను, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, ఒక తల్లిని అనరాని మాటలను అని వ్యక్తిగత దూషణలు చేసిన వల్లభనేని వంశీ లను పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళు ఏమన్నా గాంధీలు నెహ్రూలా అని ఏద్దేవా చేశారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయి ముఠా నాయకులను, రౌడీ షీటర్ లను,మదమెక్కి స్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు. . దేశంలోని అతిపెద్ద కుంభకోణాలలో ఒకటైన రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కాం కుంభకోణంలో ప్రజాధనాన్ని వాటాలు వేసుకొని వైసిపి నాయకులు పంచుకున్నారని విమర్శించారు. ప్రతినెలా 500 కోట్లు దోచేశారన్నారు. ఈ లిక్కర్ స్కామ్ లో చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పక్క ఆధారాలతోనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆయన పీఏ లు, గన్ మ్యాన్ లు ఎక్కడెక్కడ డబ్బులు తీసుకొచ్చారు ఎక్కడ దాచిపెట్టారు ఎవరెవరికి ఇచ్చారు వారి వాహనాలు ఎక్కడ తిరిగాయి సాటిలైట్ ఆధారాలు సైతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ లు అహర్నిశలు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులను తీసుకువస్తున్నారని కొనియాడారు. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేణిగుంట సమీపంలో తీసుకువచ్చిన అనేక కంపెనీలు నేటికీ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి తన ఉనికి కోసం పరామర్శల పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి ఇలానే వ్యవహరిస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# పులివెందుల జడ్పిటిసి విజయం తథ్యం.

## ధీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డీ. విజయ జ్యోతి

ప్రజాభూమి, పులివెందుల



కడప జెడ్పి ఆఫీసులో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల కాంగ్రెస్ పార్టీ తరఫున అనిల్ కుమార్ రెడ్డి ,శివ కళ్యాణ్ రెడ్డి జడ్పిటిసి ఉప ఎన్నికకు నామినేషన్ వేసే కార్యక్ర మంలో ప్రక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎస్.డి.విజయ జ్యోతి గారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ జెడ్పిటిసి ఎన్నికల తోనే పూర్వ వైభోగం వస్తుందని కాంగ్రెస్ పార్టీ తరఫున రాజశేఖర్ రెడ్డి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు అవన్నీ కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే పడతాయని అదే బాటలోనే మా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది జెడ్పిటిసి ఖచ్చితముగా కాంగ్రెస్ పార్టీ దే విజయం అని ప్రజలు కూటమి ప్రభుత్వంపై విసుకు చెందారు వైసిపి పార్టీ కి గతంలో చూసిన అనుభవాలు చాలు ఇంకా అని వారికి ప్రజలు ఓట్లు వేయరు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓట్లు వేసి గెలిపిస్తారని ఇకముందు కాంగ్రెస్ పార్టీ పులివెందుల జడ్పిటిసి విజయంతోనే మొదలవు తుందని పులివెందుల అంటే రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే పులివెందుల నియోజకవర్గం అన్న పేరు మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి కచ్చితంగా గెలవాలని ప్రజలు అనిల్ కుమార్ రెడ్డిని జడ్పిటిసి గా గెలిపించాలని ఆమె కోరారు పులివెందుల నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి గారి ఆలోచనలతో నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పనిచే స్తున్న పట్టుదలతో ఖచ్చితముగా పులివెందుల మండలం జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుం టుందని మీడియా ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహ న్ రెడ్డి, పొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి ఇర్ఫాన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీ న్, మైనార్టీ జిల్లా అధ్యక్షురాలు సంజయ్ కాంత, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్ విజయ్ కుమార్ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ మైనుద్దీన్ అట్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు గంగయ్య మైనార్టీ జిల్లా అధ్యక్షుడు రహమ తుల్లా ఖాన్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు డివిజన్ ఇన్చార్జులు హరిప్రసాద్ సిద్ధిక్ సుల్తాన్ మోహిద్దీన్ ముబారక్ భాషా నీలం గఫార్ చెన్నూరు మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు రెడ్డి , కాంగ్రెస్ పార్టీ లింగాల మండలా ధ్యక్షుడు శంకర్ రెడ్డి, చక్రాయపేట మండల పార్టీ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి ,వేముల మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ,తొండూరు మండల పార్టీ అధ్యక్షుడు వినోద్ కుమార్ ,ఖాదర్ భాషా, వేమయ్య, బద్రీనాథ్ ,సాయి, దిలీప్ ,అంకాల రెడ్డి, పెల్లిమర్రి మండల పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, తదితర కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గండి క్షేత్రం మార్గంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం

## - మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె



శ్రావణ మాసం రెండవ శనివారం సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానము నందు శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా ఆలయానికి వేలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. వందలాది మంది భక్తులు శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తి, శ్రద్ధలతో కాలినడకన గండిక్షేత్రం కు చేరుకుంటారని తెలిపారు. భక్తుల ఆకలి తీర్చేందుకు గండి క్షేత్రం మార్గ మధ్యలోని వీరన్నగట్టుపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ కాశిరెడ్డి నాయన స్వామి గుడి వద్ద మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో నేడు శనివారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్నదాన కార్యక్రమంలో వేంపల్లె మానవతా చైర్మన్ చక్రపాణి రెడ్డి, కో - చైర్మన్ కావలి కృష్ణతేజ, రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ, కార్యవర్గ సభ్యులు, మానవతా డైరెక్టర్ బోర్డు సభ్యులు, అడ్వైజర్ బోర్డు సభ్యులు, మానవత కుటుంబ సభ్యులు పాల్గొంటారని మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన మేకల తిరుమలరెడ్డి

## మండలంలో 92 నూతన స్పౌజ్ పింఛన్లు పంపిణీ.

ప్రజా భూమి, రామచంద్రపురం



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి, వికలాంగులకు, వితంతువులకు ఆర్థిక భరోసాగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతినెలా ఒకటవ తేదీ అందించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన భాగస్వామ్య పింఛన్లను శుక్రవారం నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భర్తలు పింఛన్లు తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు భార్యలకు భాగస్వామ్య పింఛన్లు సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూ. 4 వేలుకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేసిందన్నారు. త్వరలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిన్నుందని పేర్కొన్నారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో 92 మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో పండుగలా టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు భాగస్వామ్య పింఛను మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు బాదురు కోటీశ్వర్ రెడ్డి, కుప్పారెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్, మునీశ్వరయ్య, ప్రసాద్ బాబయ్య,సచివాలయం సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మాజీ ఎంపీపీ బిందు మాధవి

ప్రజాభూమి,రామచంద్రపురం



రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన భాగస్వామ్య పింఛన్లను శుక్రవారం నాయకులతో కలిసి ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో భర్తలు పింఛన్లు తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు భార్యలకు భాగస్వామ్య పింఛన్లు సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూ. 4 వేలుకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేసిందన్నారు. త్వరలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రారంబి స్తుందని పేర్కొన్నారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో 92 మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో పండుగలా టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు భాగస్వామ్య పింఛను మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్ కుమార్ రెడ్డి, కె. సోమశేఖర్, జవ్వాది ప్రకాష్,బి. సోము రాయల్, పి.వెంకటేష్ నాయుడు, ఆకా దేవరాజులు, వై జవహర్ రాయల్, టి వెంకటేష్ రెడ్డి, యోగ యాదవ్, కే మధుసూదన్ రెడ్డి, బొద్దు శేఖర్ రాయల్, ఏ కుమార్, బత్తుల సురేష్, సచివాలయం సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677